విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల
సోమవారం 18 నవంబర్ 2024 8 పేజీలు

పుట్టగొడుగుల్లా బిర్యాని పాయింట్లు

- హోటళ్లలో తనిఖీలు లేవు
- ఇబ్బడిముబ్బడిగా సెంటర్లు ఏర్పాటు
- వంటలలో ఏనూనె వినియోగిస్తున్నారో తెలియదు
- మరిగించిన నూనె వినియోగిస్తే ప్రజల ఆరోగ్యానికి హానికరమే

చీరాలలో కనబడని ఫుడ్ సేఫ్టీ అధికారులు

విశాలాంధ్ర - చీరాల :
వేగంగా అభివృద్ధి చెందుతున్న చీరాల పట్టణంలో ఇబ్బడిముబ్బడిగా బిర్యానీ పాయింట్లు, టిఫిన్ సెంటర్లు పుట్టుకొస్తున్నాయి. ఈ ఆహార పదార్థాలలో కల్తీ నూనెలు వాడితే ప్రజల ఆరోగ్యానికి తప్పవు తిప్పలు తప్పవు. రుచికి బాగానే ఉన్నా నాణ్యత మాత్రం కొన్ని చోట్ల ఉండటం లేదని భోజన ప్రియులు తెలియజేస్తున్నారు. ఆహారం కల్తీ జరుగుతుందేమోనని పరిరక్షించాల్సిన ఫుడ్ సేఫ్టీ అధికారులు చీరాల పట్టణంలో పర్యటించిన దాఖలాలు లేవని నియోజకవర్గ ప్రజలు చర్చించుకుంటున్నారు. ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే ఆహారాల శాంపిల్స్ మూడు రకాలుగా ఉంటాయి. పూర్తిగా కల్తీ అయిన ఆహారం ఇవి పూర్తిగా సురక్షితం కానివి, ఇవి తింటే పూర్తి స్థాయిలో ప్రజల ఆరోగ్యానికి హాని కలిగిస్తాయి. సబ్ స్టాండర్డ్, మిక్స్ బ్రాండ్ అంటే ఒక కంపెనీ పేరుపై నకిలీ వస్తువులు విక్రయిస్తారు బ్రాండ్ పేరుచెప్పి నకిలీ ఆహారపదార్థాలు అమ్ముతారు.

- కల్తీ నిర్ధారణ కోసం పరీక్షలు నిర్వహించాలి

వ్యాపార సంస్థలలో విక్రయించే ఆహారపదార్థాలు శాంపిల్స్ సేకరించి ఆహార పదార్థాలు కల్తీ జరిగిందని ప్రాథమికంగా నిర్ధారించాక శాంపిల్స్ సేకరించి హైదారాబాద్ లోని కల్తీ నిర్ధారణ ల్యాబ్‌కు పంపిస్తారు. రిపోర్టులు వచ్చాక సంబంధిత వ్యాపార సంస్థలపై చర్యలు మిగతా 2 లో ...

ఎన్నికల హామీలు అమలు చేయాలి

- ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ఏర్పాటు చేయాలి
- డిగ్రీ, పీజీ ఇంజినీరింగ్ విద్యార్థుల ఫీజు, వసతి బకాయిలు విడుదల చేయాలి
- 19న పొదిలిలో ఏఐఎస్ఎఫ్ ప్రకాశం జిల్లా 20వ మహాసభలు
- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కుల్లాయిస్వామి 4 లో

-విశాలాంధ్ర, ఒంగోలు

వసతి గృహాల్లో మున్సిపల్ కమిషనర్ తనిఖీ

8లో

-విశాలాంధ్ర, బాపట్ల

పేదోడి సొంతింటి కల నెరవేరాలి

- నేడు సచివాలయాల వద్ద వ్యక్తిగత అర్జీలు ఇవ్వండి
- సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ :
పేదల ఇంటి స్థలాల కోసం గ్రామీణ పట్టణాలలో సచివాలయాల దగ్గర వ్యక్తిగత అర్జీలతో సోమవారం సిద్ధంగా ఉండాలని సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ పిలుపునిచ్చారు. పట్టణంలోని మూడవ వార్డు రాజీవ్ గాంధీ కాలనీ నాలుగో సచివాలయం పరిధిలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సిపిఐ పట్టణ కార్యదర్శి మామిడి బత్తుల అశోక్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిలుగా సింగరకొండ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జెల్డీ భాగ్య శ్రీధర్ హాజరైయ్యారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ పేదోడి సొంతింటి కల ప్రభుత్వం సాకారం చేయాలన్నారు. పేదలకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు కేటాయించి ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షల చొప్పున మంజూరు మిగతా 2 లో ...

బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి స్వామి

కొండపి మండలం వెన్నూరు గ్రామం వద్ద హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులను ఆదివారం మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి పరిశీలించారు. పంచాయతీ రాజ్ శాఖ పరిధిలో నియోజకవర్గంలో జరుగుతున్న పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకొని నిర్మాణ పనుల పురోగతిపై సంతృప్తి వ్యక్తం చేసినట్లు అధికారులు తెలిపారు.

-విశాలాంధ్ర, కొండపి

బాలల హక్కుల పరిరక్షణ ఇదేనా?

విశాలాంధ్ర -టంగుటూరు:
బాలల హక్కుల కోసం చట్టాలను చేసినప్పటికీ అవి అమలు కావడం లేదు. మైనర్ బాలికలపై లైంగిక దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. మండలంలో ఐదు నెలల కాలంలో ఇద్దరు మైనర్ బాలికలపై అత్యాచారాలు జరిగాయి. అయితే టంగుటూరులో బాలికపై జరిగిన అత్యాచార ఘటనలో పోలీసులు పారదర్శకంగా వ్యవహరించి నిందితుడిని అరెస్టు చేసి మీడియాకు వెల్లడించారు. కొద్ది రోజుల క్రితం కారుమంచిలో జరిగిన ఘటనలో మాత్రం పోలీసులు వ్యవహరించిన తీరు పలు అనుమానాలకు తావిచ్చింది. నిందితుడిని అరెస్టు చేసి మీడియాకు వెల్లడించడంలోనూ పోలీసులు వ్యవహరించిన తీరు, రాజకీయ ఒత్తిళ్ళు కారణంగానే అని మండలంలో చర్చ జరుగుతుంది. బాలల హక్కులను పరిరక్షించాల్సిన అధికారుల అలసత్వం కారణంగానే మైనర్ బాలికలపై అత్యాచారాలు జరుగుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ పాఠశాలలో బాలల హక్కులకు సంబంధించి కొన్ని మార్గదర్శకాలను సూచించింది. అయితే స్వయంగా బాలల హక్కుల కమిషన్ సభ్యులు తనిఖీ చేయగా ఆ మార్గదర్శకాలు ఏవి అమలు కావడం లేదని బహిర్గతం అయింది. ప్రతి పాఠశాలలో ఫిర్యాదుల డబ్బాను ఏర్పాటు చేయవలసి ఉందని, దానిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహిళ పోలీస్ పర్యవేక్షించాలని బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ తెలియజేస్తుంది, కానీ మండలంలో ఏ ఒక్క పాఠశాలలో ఫిర్యాదుల డబ్బాను ఏర్పాటు చేయడం లేదు. 1098 చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ ను ప్రతి పాఠశాలలో ప్రదర్శించి దాని ఆవశ్యకతను పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు వివరించాల్సి ఉండగా మండలంలో ఏ పాఠశాలలోనూ మచ్చుకైనా కనబడిన దాఖలాలు లేవు. అలాగే బాలల బావవ్యక్తీకరణ కొరకు వారికి సంబంధించిన విషయాలపై నిర్ణయాధికారం కోసం బాలల సంఘాలను ప్రతి పాఠశాలలో ఏర్పాటు చేయాలని బాలల పరిరక్షణ కమిషన్ స్పష్టం చేస్తుంది, కానీ క్షేత్రస్థాయిలో పాఠశాలలలో బాలల సంఘాలు మిగతా 2 లో ...

రోడ్డు ప్రమాదంలో ముగ్గురు విద్యార్థుల మృతి

విశాలాంధ్ర -ఒంగోలు : ఒంగోలు నగర పరిధిలోని కొప్పోలు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు విద్యార్థులు మృతి చెందారు. ఆదివారం మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో ఒంగోలు నుండి కొప్పులకు స్కూటీపై ముగ్గురు విద్యార్థులు వెళ్తుండగా వాటర్ ట్యాంకర్‌ను ఢీకొని విద్యార్థులు మృతి చెందారు. ఇంటర్ చదువుతున్న కన్నె దారి రేవ్సంత్, 10,ఏడవ తరగతి చదువుతున్న అన్నదమ్ములు వద్దే వికాస్, వద్దే విశాల్ ఈ ప్రమాదంలో మృతి చెందారు. ముగ్గురు విద్యార్థులు దళిత కుటుంబాలకు చెందిన వారు కావటం విశేషం. విద్యార్థుల మృతి కొప్పోల్ గ్రామం కన్నీటి పర్యంతమయింది. మార్చురి లో ఉన్న విద్యార్థుల పార్థివ దేహాలను ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, ఒంగోలు నగర పాలక సంస్థ 10వ డివిజన్ కార్పొరేటర్ బెంగళూరు నరసయ్య, దళిత నాయకులు నేను నాగేంద్రరావు, గంట సుబ్బారావు, దారా అంజయ్య, దేవరపల్లి రమణయ్య తదితరులు పరిశీలించారు. వృద్ధుల కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

నారా రామ్మూర్తి నాయుడుకు నివాళులు

విశాలాంధ్ర-కురిచేడు : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తమ్ముడు నారా రామ్మూర్తి నాయుడు అనారోగ్యముతో మరణించడంతో ఆదివారం మండల తెలుగు దేశం కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలేసి శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పిడతల నేమిలయ్య మొగల్ మస్తాన్వలి డాక్టర్ సునీల్ నబి మస్తాన్ మూలకాల సుబ్బారావు మాజీ సర్పంచి మెరువ పెద్దిరెడ్డి పాపారావు ఉనగిరి కోటేశ్వరరావు మాజీ అధ్యక్షులు కాట్రాజు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వాహనం 25న వేలం

విశాలాంధ్ర-గిద్దలూరు : గిద్దలూరు ఐ.సి.డి.ఎస్ ప్రాజెక్టు ప్రభుత్వ అధికారి వాహనం జీపు ఫైబర్ బాడీ 540 డిపి 1996 మోడల్ ఏపీ 27 బి 1995 నెంబర్ గల వాహనము ను, మార్కాపురం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం నందు 27,300/- రూపాయలకు అమ్మకానికి ధ్రువీకరించారు. ఆసక్తి కలిగిన టెండరు దారులు ఈ నెల 25వ తేది మధ్యాహ్నం 3 గంటలకు నేరుగా గిద్దలూరు పట్టణంలోని మున్సిపల్ ఆఫీసు సమీపంలో గల ఐసిడిఎస్ ప్రాజెక్టు గిద్దలూరు కార్యాలయం నందు జరుగు ఆప్షన్లో పాల్గొనవచ్చును. ఆప్షన్‌లో పాల్గొనదలచిన టెండర్ దారులు 1000 రూపాయలు డిమాండ్ డ్రాఫ్ట్ సిడిపిఓ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ గిద్దలూరు వారి పేరిట ఎస్బిఐలో చెల్లించే విధంగా టెండర్‌లో పాల్గొనే ముందుగా కార్యాలయం నందు సమర్పించాలని, గిద్దలూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి ఒక ప్రకటనలో తెలియజేసి ఉన్నారు.

వృధాగా పోతున్న నీరు

విశాలాంధ్ర- వెలిగండ్ల: మండలంలోని మొగోళ్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద నీరు వృధా అవుతుంది నీళ్లు లేక ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ ఉన్న నీటిని సద్వినియోగపర్చుకోకుండా వృధాగా నీరు పోతున్న పంచాయతీ సిబ్బంది పట్టించుకోవడం లేదు. అధికారులు చొరవ తీసుకొని వెంటనే నీరు పోకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. అలా జరగకపోతే నీరు మొత్తం మొగులూరు సెంటరు కనిగిరి నుండి సిఎస్పురం పోయి భైరవకోన పోయే రద్దీ రహదారి కావటంతో నీరు సెంటర్ వద్దకు చేరుతుండటంతో ప్రజలు వాహనదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు వెంటనే పరిష్కారం చూపించాలని కోరుతున్నారు.



'రైజ్'లో ముగిసిన మహిళా కబడ్డీ సెలెక్షన్స్

విశాలాంధ్ర-టంగుటూరు : స్థానిక రైజ్ కృష్ణ సాయి ప్రకాశం గ్రూప్ కళాశాలలో జేఎన్టీయూ కాకినాడ రెండు రోజులుగా నిర్వహించిన సెంట్రల్ జోన్ మహిళా కబడ్డీ ఇంటర్ కాలిజాట్ మరియు సెలక్షన్ ట్రైల్స్ విజయవంతముగా ముగిశాయని, కళాశాలల సెక్రటరీ శిద్దా హనుమంత రావు తెలియజేసారు. రెండవ రోజు జరిగిన ఫైనల్ రౌండ్స్ పోటీలలో విజేతలను, యూనివర్సిటీ తరుపున ఆడేందుకు ప్రతిభ గల 12 మంది సభ్యులను కూడా ఎంపిక చేసారు, జేఎన్టీయూ కాకినాడ యూనివర్సిటీ క్రీడల కార్యదర్శి డాక్టర్ జి.శ్యామ్ కుమార్ అధ్యక్షతన నిర్ణయించడమైనది జరిగిందని కళాశాల డైరెక్టర్ డాక్టర్ భాస్కరరావు తెలియచేసారు. రెండవ రోజు జరిగిన క్రీడలలో ఫైనల్ రౌండ్‌కి యస్. ఆర్ జి.ఈ.సి. గుడ్లవల్లేరు, సెయింట్ మేరీస్ గుడ్లవల్లేరు కళాశాల వారు విజయం సాధించారు. విజేతలకు కళాశాల ట్రెజరర్ శిద్దా భరత్, రాగ చీఫ్ చేతులమీదుగా కప్పును అందచేసారు. అనంతరము పాల్గొన్న జట్లు లో నుంచి అత్యధిక ప్రతిభ కనబర్చిన కొంతమంది క్రీడాకారులను సెలక్షన్ ద్వారా యూనివర్సిటీ టీంకి ఆడేందుకు 12 మందిని ఎంపిక చేయడం జరిగిందని, వారిలో ఇద్దరు రైజ్ విద్యార్థులు పి అంజని డివి సుస్మిత ఉన్నారు. ఎంపిక చేసిన టీం సభ్యులు ఈ నెల తేదీ 26 నుండి 30లలో కేరళ రాష్ట్రము, కొట్టయం లోని మహాత్మా గాంధీ యూనివర్సిటీలో జరిగే సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ మహిళా కబడ్డీ టోర్నమెంట్‌లో జేఎన్టీయూకే యూనివర్సిటీ తరుపున ఆడతారని ఫిజికల్ డైరెక్టర్ హిమచంద్ర బాబు తెలియ చేశారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-కనిగిరి : రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలైన సంఘటన కనిగిరి మండలం చాకిరాల సమీపంలో ఆదివారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే సిఎస్పురం వైపు వెళ్తున్న కారును కనిగిరి వైపు ఎదురుగా వస్తున్న మోటారు బైకు ఢీకొనటంతో మోటారు బైకుపై ప్రయాణిస్తున్న తాళ్లూరు మండలం గంగవరంకు చెందిన నాగిరెడ్డి తీవ్ర గాయాల పాలయ్యాడు. క్షతగాత్రుడిని కనిగిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఒంగోలుకు తరలించాలని వైద్యులు సూచించగా తరలించారు.

పేదోడి సొంతింటి కల నెరవేరాలి

(మొదటిపేజీ తరువాయి)

చేయలని కోరుతూ అర్జీలు ఇవ్వనున్నట్లు తెలిపారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో పేదలకు గ్రామాల్లో ఒకటిన్నర సెంట్లు, పట్టణాల్లో 1 సెంటు చొప్పున ఇళ్ల స్థలాల పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఇచ్చినా స్థలాలు గ్రామాలకు, పట్టణాలకు సుదూరంగా నివాసయోగ్యం కాని ప్రాంతాలలో కేటాయించారని తెలిపారు. చాలామంది పేదలకు ఇప్పటివరకు ఇళ్ల స్థలాలు చూపలేదన్నారు. ప్రభుత్వం ఇచ్చే 1 సెంటు స్థలం పేదల నివాసానికి ఏమాత్రం సరిపోదని భారత కమ్యూనిస్టు పార్టీ ఆనాడే వైసిపి ప్రభుత్వానికి చెప్పినప్పటికీ ఖాతరు చేయకుండా మొండిగా ముందుకెళ్లిందన్నారు. కాకి లెక్కలతో 32 లక్షల మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చినప్పటికీ పేదలు ఆ స్థలాల పట్ల సుముఖత చూపలేదన్నారు. పైగా ఇంటి నిర్మాణానికి ఇచ్చే ఆర్థిక సహాయం కూడా కేవలం రూ. 1,80,000లు మాత్రమే ప్రకటించారన్నారు. ఆ ఆర్థిక సహాయంతో పునాదులు కూడా పూర్తి చేయలేమని పేదలెవ్వరూ కూడా ఇంటి నిర్మాణం చేపట్టలేదన్నారు. వైసిపి ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ఇళ్లస్థలాలు, పట్టాలు నిరుపయోగంగా మారాయన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదలకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్ల చొప్పున ఇళ్ల స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కూడా ముఖ్యమంత్రి అదే విధంగా హామీ ఇస్తూ, ఇంటి నిర్మాణానికి రూ. 4 లక్షల చొప్పున ఇస్తామని ప్రకటించారన్నారు. ఇంటి స్థలాల కేటాయింపు పట్ల చంద్రబాబు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సానుకూలమే అయినా సిమెంటు, ఇసుక, ఇటుక, ఇనుము, కంకర తదితర సామాగ్రి ధరలు పెరిగిన రీత్యా రూ. 5 లక్షలకు పెంచి గృహ నిర్మాణానికి మంజూరు చేయాలన్నారు. పేదల ఇళ్ల నిర్మాణానికి సిమెంట్, ఇసుక, ఇనుము, ఇటుక, కంకర ప్రభుత్వమే ఉచితంగా సరఫరా చేయాలన్నారు. ఇళ్ల స్థలాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పట్టణాల్లో, గ్రామాల్లో నివాసయోగ్యంగా, గృహ నిర్మాణానికి అనువైన ప్రాంతాలను గుర్తించాలన్నారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన లేవుట్లను గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలను కేటాయించాలని కోరారు. రోడ్లు, విద్యుత్, త్రాగునీరు, డ్రైనేజీ పారుదల వంటి మౌలిక సౌకర్యాలు కల్పించేందుకు తగు తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు ముత్తి రెడ్డి నాగేశ్వరరావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

బాలల హక్కుల పరిరక్షణ ఇదేనా?

(మొదటిపేజీ తరువాయి)

ఉపాధ్యాయులు ఏర్పాటు చేయడం లేదు. అంతేకాకుండా మహిళా పోలీసులు పాఠశాలకు అందుబాటులో ఉంటూ పాఠశాలకు వచ్చే బాలల కు ఆకతాయిల బారిన పడకుండా వారికి రక్షణ కల్పిస్తూ ఉండాలని బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సూచిస్తున్నప్పటికీ మహిళా పోలీసులు అందుబాటులో ఉండటం లేదు. టంగుటూరు గవర్నమెంట్ హై స్కూల్లో చదివే బాలిక అత్యాచారానికి గురైంది నిందితుడిపై ఫోక్సో చట్టం క్రింద కేసు నమోదు చేసి పోలీసులు అరెస్టు చేశారు. అయినప్పటికీ టంగుటూరు గవర్నమెంట్ హై స్కూల్ కు వెళ్లే విద్యార్థులను ఆకతాయిలు ర్యాగింగ్ చేస్తున్నారని తల్లిదండ్రులు స్వయంగా బాలల హక్కుల పరిరక్షణ కమిషన్కు ఫిర్యాదు చేశారు. వారు స్పందించి పాఠశాలను తనిఖీ చేసిన విషయం విధితమే. పాఠశాలలో తనిఖీ నిర్వహించిన బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు బత్తుల పద్మావతి స్వయంగా ఒంగోలు డిఎస్పికు ఫోన్‌లో ఫిర్యాదు చేశారు. టంగుటూరు గవర్నమెంట్ హై స్కూల్ మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలికల బీసీ గురుకుల పాఠశాల ప్రాంతాలలో పోలీస్ బీట్ ఏర్పాటుచేసి విద్యార్థులకు రక్షణ కల్పించాలని ఫిర్యాదు చేశారు.

వారు ఫిర్యాదు చేసి నెల రోజులు అవుతున్నప్పటికీ ఆ ప్రాంతంలో పోలీస్ బీట్ నిర్వహించలేదని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. ఏది ఏమైనా బాలల హక్కులు పరిరక్షించబడాలంటే చట్టాలు కఠినమైన శిక్షలే కాకుండా వాటిని అమలు చేయవలసిన అధికారులు అలసత్వం వీడి బాలల హక్కులను పరిరక్షించాలని తల్లిదండ్రులు కోరు కుంటున్నారు.

బిర్యాని పాయింట్లు

(మొదటిపేజీ తరువాయి)

తీసుకోవాలి.

– కల్తీ చేసిన వ్యాపార సంస్థలకు శిక్షలు ఇలా

కల్తీ జరిగిందనీ తేలితే ఫుడ్ సేఫ్టీ అధికారులు క్రిమినల్ కేసులు పెట్టాలి. ఫుడ్ సేఫ్టీ యాక్ట్ 2006 ప్రకారం నిర్ధారణ అయితే రూ. 10 లక్షల జరిమానా జైలు శిక్షలు సైతం ఈ చట్టాలలో రూపొందించారు. అలాగే వ్యాపార సంస్థలకు సీలుకూడా వేస్తారు.

– ప్రస్తుత ఆహార పదార్థాలలో కల్తీలు పెరిగిపోయాయి, పాలు కల్తీ చేస్తారు, నెయ్యి, దాల్డా, వెన్న కల్తీ. యూరియా, పామాయిల్ కలిపి పాలు తయారు చేస్తారు. నెయ్యిలో దాల్డా వేసి కల్తీ చేస్తారు. అల్లం వెల్లుల్లి పేస్ట్ అరటి కాయ తొండాలతో చేస్తారు, మిరియాలు బొప్పాయి గింజలతో చేస్తారు.

– హోటళ్లలో ఆహార పదార్థాల నిల్వ

హోటళ్లలో నిల్వ చేసిన, కుళ్లిన ఆహార పదార్థాలు గుర్తించి ధ్వంసం చేయాల్సిన అధికారులు విక్రయ కేంద్రాలపై రైడ్ చేసిన దాఖలాలు లేవని నియోజకవర్గ ప్రజలు చర్చించుకుంటున్నారు. చద్దిపడిన ఆహారపదార్థాలు కొనుగోలుదారులు తిన్న, మరగించిన నూనె వాడి అమ్మకాలు జరిపిన ప్రజల ఆరోగ్యానికి తిప్పలు తప్పవు. ఇప్పటికే పట్టణంలో ఇబ్బడిముబ్బడిగా ఏర్పడుతున్న బిర్యానీ సెంటర్లు టి సెంటర్లు, కల్తీ చేస్తున్నారా నాణ్యమైన ఉత్పత్తులు అమ్ముతున్నారా తెలియక ఏదిపడితే అది తింటున్నారు.

– ఫ్రూట్స్ పక్వానికి, కెమికల్స్ వాడరాదు

పచ్చి పండ్లను ఫలాల్ని పక్వానికి ప్రభుత్వం అనుమతులు ఉన్న రైపన్సర్స్ మాత్రమే వినియోగించాలి. చైనా తయారీ రైపన్సర్స్ వినియోగిస్తే చట్టపరంగా చర్యలు తీసుకోవాల్సిన అధికారులు చీరాల పట్టణంలో పర్యటించిన దాఖలాలు లేవు.

– వంట నూనె తిరిగి వినియోగం చేయరాదు

ఒకసారి మరిగించిన వంటనూనె తిరిగి వినియోగిస్తే చట్టపరంగా చర్యలు తీసుకోవాల్సిన అధికారులు పట్టణంలో పర్యటించి శాంపిల్స్ సేకరించిన దాఖలాలు లేవు.

– మినరల్ వాటర్ బాటిళ్లు స్టాండర్డ్స్ ఉండాలి

వ్యాపార సంస్థలు వాటర్ బాటిళ్లు విక్రయాలు చేయాలంటే ఎఫ్ఎస్ఎస్ఏఐ సర్టిఫికెట్ తప్పనిసరిగా ఉండాలి, అది లేకుండా విక్రయిస్తే అధికారులు చర్యలు తీసుకోవాలి, చీరాలలో వాటర్ బాట్లింగ్ కంపెనీలు వున్నప్పటికీ ఆయా సంస్థలవారు నిబంధనలకు అనుగుణంగా అనుమతులున్నాయో లేదో తెలియదు.

ఫుడ్ సేఫ్టీ అధికారులు ఇప్పటికైనా మేల్కొని చీరాల పట్టణంలోని బిర్యానీ పాయింట్లు, టీ సెంటర్లు, టిఫిన్ సెంటర్ల శాంపిల్స్ సేకరించి ప్రజలకు నాణ్యమైన ఆహారం దొరికేలా చర్యలు తీసుకోవాలని నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు.

– విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు

ఆహార భద్రతపై విస్తృత స్థాయిలో సంబంధిత శాఖ అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తద్వారా ప్రజలకు, వ్యాపార సంస్థలకు అవగాహన పెరుగుతుందని ప్రజలు కోరుతున్నారు.

బాల్యవివాహాన్ని అడ్డుకున్న అధికారులు

విశాలాంధ్ర-పుల్లలచెరువు : ఆదివారం రాత్రి జరగాల్సిన బాల్యవివాహాన్ని అడ్డుకున్న సంఘటన మండలంలోని సింగుపల్లి గ్రామంలో ఆదివారం జరిగింది. సింగుపల్లి గ్రామానికి చెందిన తెల్లమేకల మన్నేయ్య, వీరమ్మల కుమార్తె అయిన మైనర్ బాలిక(16)కు ఆదివారం రాత్రి 10 గంటలకు బాల్యవివాహం జరుగుతుందని సమాచారం అందడంతో ఐసిడిఎస్ సూపర్వైజర్ శివలక్ష్మి, ఎస్సై సంపత్ కుమార్, పంచాయతీ కార్యదర్శి, సెర్ప్ సంస్థ సభ్యులు ధర్మానాయక్, బాబు, గురవయ్య, అంగన్వాడీ కార్యకర్త సహకారంతో బాల్యవివాహాన్ని నిలుపుదల చేసి బాలిక తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. వరుడు గాజుల ఆంజనేయులు, వరుడి తల్లిదండ్రులకు అధికారులు కౌన్సెలింగ్ ఇచ్చారు.

అక్రమ రేషన్ బియ్యం పట్టివేత

విశాలాంధ్ర-కోమరోలు : కొమరోలు మండలం ఇస్లాంపేటలో అక్రమంగా నిల్వ ఉంచిన 25 బస్తాల రేషన్ బియ్యాన్ని ఎన్ఫోర్స్మెంట్ అధికారులు ఆదివారం వలపన్ని పట్టుకున్నారు. ఓ ఇంట్లో అక్రమంగా రేషన్ బియ్యాన్ని నిల్వపుంచారన్న సమాచారంతో తాసిల్దార్ భాగ్యలక్ష్మి ఎన్ఫోర్స్మెంట్ డీటీ స్వాతిని రేషన్ బియ్యాన్ని సీజ్ చేయాలని ఆదేశించారు. దీంతో అక్కడ చేరుకున్న ఎన్ఫోర్స్మెంట్ అధికారులు 25 బస్తాల రేషన్ బియ్యం, 50 కేజీల బస్తాలను స్వాధీనం చేసుకున్నారు. అక్రమంగా రేషన్ బియ్యం నిల్వమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

బంగారు బాల్యం బాలల వారోత్సవాలు విజయవంతం చేయండి

విశాలాంధ్ర-పీసీపల్లి : బంగారు బాల్యం బాలల వారోత్సవాలు విజయవంతం చేయాలని ఎంపీడీవో ప్రభాకర శర్మ తెలిపారు. నేడు మండలంలోని 18 గ్రామ పంచాయతీలలో బంగారు బాల్యం బాలల వారోత్సవాలుపై గ్రామ పంచాయతీ బంగారు బాల్యం కమిటీచే సభ నిర్వహించడం జరుగుతుందని అన్ని గ్రామ పంచాయతీ పరిధిలోని శాఖల అధికారులు ఈ గ్రామ సభలో హాజరై అంగవైకల్యం కలిగిన వారు ఇతర బాలికలను గుర్తించి వారి కుటుంబాలకు తగు సదుపాయాలు కలగజేసే విధంగా పనిచేయాలని అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి గ్రామపంచాయతీ పరిధిలోని అన్ని శాఖల అధికారులు తప్పకుండా హాజరు కావాలని తెలిపారు.

అయ్యప్ప పడిపూజ

విశాలాంధ్ర-కొండపి : మండలంలోని వివిధ గ్రామాల్లో అయ్యప్ప పడి పూజలు ఘనంగా నిర్వహిస్తున్నారు. స్థానిక కట్టువారి పాలెం రోడ్డు అయ్యప్ప స్వామి దేవస్థానంలో ప్రతిరోజు పూజా కార్యక్రమాలు అన్నదానం నిర్వహిస్తున్నారు. చుట్టుపక్కల గ్రామాలను సైతం ప్రతిరోజు అయ్యప్పలు శివ స్వాములు తదితర భక్తులు కొండేపి వచ్చి భిక్ష చేస్తున్నారు. పలు గ్రామాల్లో పడిపూజ పెట్టుకుని స్వాములు రాత్రిపూట అయ్యప్ప భజనలు నిర్వహించు కుంటున్నారు. గ్రామాలు అయ్యప్ప నామస్మరణతో మారుమోగుతున్నాయి.

జాతీయస్థాయి ఖోఖో పోటీలకు కనిగిరి ఎంఎస్ఎం విద్యార్థులు

విశాలాంధ్ర-కనిగిరి : ఈనెల 25 నుండి 29 వరకు ఉత్తరప్రదేశ్ లోని ఆలీగఢ్ లో జరిగే 43వ జాతీయస్థాయి ఖో ఖో పోటీలలో పాల్గొనే ఆంధ్రప్రదేశ్ బాలికల జట్టులో ప్రకాశం జిల్లాలోని కనిగిరి ఎంఎస్ఎం కళాశాలలో డిగ్రీ ప్రథమ సంవత్సరం చదువుతున్న టి సుస్మిత మరియు ఎం.ఎస్.ఆర్ కళాశాలకు చెందిన ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఆర్ యశోద ఎంపికైనట్లుగా ప్రకాశం జిల్లా ఖోఖో సంఘ ప్రధాన కార్యదర్శి బి కాశీ విశ్వనాథరెడ్డి తెలిపారు. గత నెల 25 నుండి 27 వరకు చిత్తూరు జిల్లా కాణిపాకం లో జరిగిన 43వ రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలలో ప్రకాశం జిల్లా కు ప్రాతినిధ్యం వహించి జట్టు తృతీయ స్థానం సాధించుటలో కృషిచేసి రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యారు.

వీరు ఈనెల 8 నుండి 22 వరకు తూర్పుగోదావరి జిల్లా కాకినాడ జేఎన్టీయూ యూనివర్సిటీలో జరిగే శిక్షణా శిబిరంలో పాల్గొంటున్నారు ఈ ఇరువురి క్రీడాకారులను రాష్ట్ర ఖోఖో సంఘ చీఫ్ పాట్రన్ కనిగిరి శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి చైర్మన్ బిసిహెచ్ గరటయ్య అధ్యక్ష కార్యదర్శులు టీ ఎస్ ఆర్ కె ప్రసాద్, ఎం సీతారామ రెడ్డి మరియు జిల్లా అధ్యక్షులు కె భాస్కర రావు ట్రెజరర్ కే హనుమంతరావు మరియు ఎంఎస్ మ్ కళాశాల కరస్పాండెంట్ వై సుబ్బారావు ఎంఎస్ఆర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ టి. వెంకటరెడ్డి మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించారు.

బంగారు బాల్యాన్ని విజయవంతం చేయండి

విశాలాంధ్ర-రాచర్ల : మండలంలో జరిగే బాల్యం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల విద్యాశాఖ అధికారులు వి గిరిధర్ శర్మ ఏ.కోటేశ్వరావులు అన్నారు. మండలంలోని కస్తూర్బా గురుకుల పాఠశాలలో జరిగే బాల్యం కార్యక్రమాలను పరిశీలించారు. కస్తూర్బా విద్యాలయంలో సమగ్ర శిక్ష కార్యదర్శి దేవానంద రెడ్డి ఆదేశాల మేరకు ఆరు నుండి పదవ తరగతి వరకు సబ్జెక్టులో డిక్టేషన్ పరీక్షలు విద్యార్థులకు నిర్వహించారు. ఈ పరీక్షల మూల్యాంకన్ని ఎంఈఓ కార్యాలయంలో పూర్తిచేసి సంబంధిత ప్రొఫార్మాలో రాష్ట్ర పథక కార్యాలయానికి పంపడం జరిగిందని ఆయన తెలిపారు. గురుకుల పాఠశాలలో భాగంగా బంగారు బాల్యంలో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు పెయింటింగ్ రైటింగ్ నిర్వహించినట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ టి మేరీ కుమారి కస్తూరిబా ప్రత్యేక అధికారి డి మాలకొండమ్మ పాల్గొన్నారు.

లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వామి శిఖర కలశ పునః ప్రతిష్ఠ

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని మారెళ్ళ గ్రామంలో శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ సమేత గోపయ్య స్వామి ఆలయ శిఖర కలశ పునః ప్రతిష్ఠ కార్యక్రమం ఆదివారం ఎంతో వైభవంగా నిర్వహించారు. స్వామివారికి అభిషేకాలు, అర్చనలు చేశారు, గ్రామ ప్రధాన వీధుల్లో పసుపు, కుంకుమలను, ఊరేగించి అమ్మవారికి సమర్పించారు. స్వామివారికి కళ్యాణ మహోత్సవం కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. స్వామివారి వద్ద పీటలపై దంపతులైన గునుపూడి వీరాంజనేయులు ధర్మపత్ని అంజమ్మ, చల్లగుండ్ల ప్రసాదు ధర్మపత్ని సంధ్యారాణి, చొప్పరపు సాయి ధర్మపత్ని వెంకటలక్ష్మిలు స్వామి వారి వద్ద పీటలపై కూర్చొని ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితులు కొండూరి శ్రీరామ జనార్ధన శర్మ, పిల్లలమర్రి దక్షిణామూర్తి శర్మ(తెనాలి వాస్తవ్యులు) మంత్రోచ్ఛరణలతో ఉత్సవ విగ్రహాలకు పూజలు చేశారు. ఈ కార్యక్రమం గార్లపాటి సత్యనారాయణ, గార్లపాటి హరనాధ బాబు, గార్లపాటి శ్రీనివాసరావు, గునుపూడి సుబ్రమణ్యం, గునుపూడి నరసింహారావు,శికాకొల్లి సురేష్, గార్లపాటి శివఆధ్వర్యంలో జరిగాయి. ఆలయ కమిటీ పెద్దలు చొప్పరపుబ్రహ్మం, చిరుమామిళ్ల అంజయ్య, గార్లపాటి కృష్ణ, గార్లపాటి బ్రహ్మం, పాల్గొన్నారు. ఆలయం వద్ద భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

బీజేపీ క్రియాశీల సభ్యత్వం నమోదు

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : బిజెపి క్రియాశీల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆదివారం మండల కేంద్రంలో మండల బిజెపి అధ్యక్షుడు సూరవరం గండి వీరారెడ్డి ఆధ్వర్యంలో దోర్నాల మండలంలో బిజెపి క్రియాశీల సభ్యత్వ నమోదు కార్యక్రమంలో దోర్నాల మండల బిజెపి అధ్యక్షుడు సురవరం గండి వీరారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మాట్లాడుతున్న ఎర్రగొండపాలెం నియోజక వర్గ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ ఎనమల నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర జిల్లా పిలుపుమేరకు సభ్యత్వ నమోదు క్రియాశీలక సభ్యత్వం మండలంలో 25 మంది సభ్యత్వం నమోదు క్రియాశీలకంగా పనిచేసిన వారందరికి ధన్య వాదములు తెలుపుతూ మన దేశ ప్రధాని మోడీ పేదల కోసం, రైతాంగం కోసం 130 సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టిన అందులో భాగంగా మన ఏపీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి నాయకత్వం లోను సభ్యత్వంలోనూ ఎనలేని విధంగా రాష్ట్రంలోనూ సభ్యత్వ నమోదులో చేయించడం చాలా ఎనలేని కృషి చేసినందుకు, మంచిది అని తెలిపారు. అలాగే ఒంగోలు బిజెపి జిల్లా అధ్యక్షులు పివి శివారెడ్డి పర్యవేక్షణలో మా నియోజక వర్గంలో అత్యధిక సభ్యత్వం నమోదు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ బిజెపి కార్యవర్గ సభ్యులు కాసిం పీరా, మండల కిషన్ మోర్చా అధ్యక్షులు అల్లూరు రెడ్డి, మండల ఎస్సీ మోర్చా అధ్యక్షులు కే గాలయ్య, లక్ష్మీరెడ్డి, దానియేలు, మండలంలో బిజెపి నాయకత్వంలో సభ్యత్వం నమోదు కార్యక్రమంలో పాల్గొన్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.

తల్లిదండ్రుల భాగస్వామ్యంతోనే బాలలకు బంగారు భవిష్యత్తు

చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్

విశాలాంధ్ర-కనిగిరి : బంగారు బాలోత్సవాలు కార్యక్రమంలో భాగంగా కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని ముక్కు కాశిరెడ్డి గిరిజన కాలనిలో ఆదివారం సామూహిక సమావేశం ఏర్పాటు చేయుడమైనది. ఈ కార్యక్రమానికి హాజరైన కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ మన పిల్లల భవిష్యత్ కొరకు జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా బంగారు బాల్యం కార్యక్రమంలో భాగంగా బాలోత్సవాలు జరుపుకోవడం బాలల బంగారు భవిష్యత్కు పునాది అని అన్నారు. తల్లిదండ్రుల భాగస్వామ్యంతోనే బాలలకు బంగారు భవిష్యత్తు అని తల్లిదండ్రులకు తెలిపారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులకు విద్యా హక్కు, పౌష్టికాహారం, బాలల ఆరోగ్యం,బాలల రక్షణ, బాల్య వివాహల రహిత ప్రకాశం పై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో ఐ.సి.డి.ఎస్ సూపర్వైజర్ పార్వతి పారా లీగల్ వాలంటీర్ గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, జి ఎస్ అండ్ జి డి కె ఫౌండేషన్ కోఆర్డినేటర్ నవకుమార్, తల్లిదండ్రులు,కాలనీ పెద్దలు, సచివాలయం సిబ్బంది,మెప్మా సిబ్బంది,అంగన్వాడీ టీచర్, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనం బోల్తా

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండల కేంద్రమైన ముండ్లమూరులో ద్విచక్ర వాహనం అదుపుతప్పి బోల్తా పడడంతో నలుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి. దర్శి మండలం జముకుల దిన్నె గ్రామానికి చెందిన కుటుంబ సభ్యులు ద్విచక్ర వాహనంపై అద్దంకి వెళ్లి పనులు ముగించుకొని తిరుగు ప్రయాణంలో దర్శి వైపు వెళుతుండగా మార్గమధ్యంలో ముళ్ళమూరు బస్టాండ్ సెంటర్లో కుక్క అడ్డు రావడంతో ద్విచక్ర వాహనం బోల్తా పడి నలుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికులు వెంటనే ముళ్ళమూ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కు తీసుకు వెళ్లగా స్టాఫ్ నర్స్ కే మాధవి ప్రథమ చికిత్స చేశారు.

గ్రంథాలయంలో కవి సమ్మేళనం

విశాలాంధ్ర-తర్లుపాడు : మండల కేంద్రమైన తర్లుపాడులోని గ్రంథాలయంలో గ్రంధపాలకుడు పివి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా పలువురు వక్త లైన పెరుమాళ్ళ కోటి మోహన్ ఉపాధ్యాయులు ప్రముఖమైన పుస్తకాల యొక్క ప్రాధాన్యతను గురించి వివరించడం జరిగినది. తదుపరి విద్యార్థినీ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు జూనియర్ విభాగం నుండి 6 7 8 తరగతులు సీనియర్ విభాగం నుండి 9 10 తరగతులకు అంశము స్వామి వివేకానంద జీవిత విశేషాలు గౌతమ బుద్ధ జీవిత విశేషాలు మీద వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగినది. తదుపరి విద్యార్థినీ విద్యార్థులకు చెస్ మరియు క్యారమ్స్ పోటీలు నిర్వహించడకూడా జరిగినది ఈ కార్యక్రమమున కు విద్యార్థినీ విద్యార్థులు 48 మంది పాల్గొనడం జరిగినది. అందులోని విద్యార్థులు గ్రంథాలయ సభ్యత్వం 5 గురు తీసుకోవడం జరిగినది ముఖ్య అతిథులుగా పి.కోటి మోహన్ జి శ్రీనివాసులు మల్లికార్జున ప్రకాష్ మరియు గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగినది గ్రంథపాలకుడు పీవీ సుబ్బారెడ్డి గారు వారిని ఆహ్వానించడం జరిగినది. ఈ కార్యక్రమం అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు స్వీట్స్ పంచడం జరిగినది.

సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే డాక్టర్ 'ఉగ్ర'

విశాలాంధ్ర-పామూరు : మండల కేంద్రమైన పామూరు పట్టణంలోని 2002/2 సర్వే నెంబర్‌లో క్రయ, విక్రయాలకు రిజిస్ట్రేషన్‌లు జరగకుండా నిలిపి వేశారు. గత 5 సంవత్సరాలు పైగా అధికారుల తిరుగుతున్న ప్రయోజనం కలగలేదు. ఈ సమస్యను కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి దృష్టికి దాదాపు మూడు నెలల వారు తీసుకు తీసుకు వెళ్లడం జరిగింది. సమస్యను పరిష్కరించి ఎన్‌ఓసి కాఫీని ఆదివారం ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి సమస్య కోసం తిరిగిన రాచురి మన్మధరావు, అల్లు వెంకటేశ్వర్లులుకు అందించారు. ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ రేపటి నుండి 200/2 సర్వేనెంబర్‌లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రజా విక్రయాలకు రిజిస్ట్రేషన్‌లు జరుపుకోవచ్చన్నారు. ఈ సందర్భంగా రాచురి మన్మధ రావు, అల్లు వెంకటేశ్వర్లు ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో పందిటి హరీష్, పెసల నరసింహారావు, సోమిశెట్టి లక్ష్మణ పాల్గొన్నారు.

కాలువల్లో పూడికతీత

విశాలాంధ్ర-తాళ్లూరు : తాళ్లూరు-ముండ్లమూరు ఆర్ అండ్ బి రోడ్‌లో తాళ్లూరు పడమటి బజారు నుండి సైడు కాలువలను ఎంపీడీఓ సుందర రామయ్య ఆదేశాలతో గ్రామ కార్యదర్శి ఐ.రమణా రెడ్డి, సర్పంచి మేకల చార్లెస్ సర్జన్ సమక్షంలో ప్రొక్లయిన్తో క్లియర్ చేయించారు. కాలువలు పూడి పోయి పూర్తిగా ఆర్ అండ్‌బి రోడ్లో నీరు వస్తుండటంతో వాహనదారులకు బాగా ఇబ్బందికరంగా మారింది. రోడ్ సైతం గుంతల మయం కావటంతో గమనించిన అధికారులు తక్షణమే స్పందించి బాగు చేయించారు. నాయకుడు ఐ.శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు.

గంట స్వరూపను కలిసిన జనసేన నాయకులు

విశాలాంధ్ర-బేస్తవారిపేట : జనసేన గిద్దలూరు నియోజకవర్గ ఇంఛార్జి బెల్లంకొండ సాయిబాబు ఆదేశాల మేరకు కంభం మండలం పర్యటనకి విచ్చేసిన జనసేన పార్టీ నాయకురాలు, రాష్ట్ర పర్యాటక శాఖ డైరెక్టర్ గంటా స్వరూపను బేస్తవారిపేట మండల జనసేన నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి లంకా నరసింహారావు, సంయుక్త కార్యదర్శి కాల్వ బాల రంగయ్య, మండల అధ్యక్షులు ముంతల మధుసూదన్ రెడ్డి, తాడిసెట్టి ప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి లోకేష్, నాయకులు సందు నారాయణ, కోల్ల రమణ, శంకర్, సంకుల వెంకటేశ్వర్లు, పెద్ది రామచంద్రుడు, ఆకుల రమేశ్, నార నారాయణ, పాలబత్తిని శ్రీనివాసులు, ముంతల వివేకానంద రెడ్డి, సర్వేశ్వర రెడ్డి, అర్ధవీడు మండల నాయకులు రంగయ్య పాల్గొన్నారు.

గుంటి గంగా భవానికి పూజలు

విశాలాంధ్ర-తాళ్లూరు : జిల్లాలో ప్రసిద్ధి చెందిన గుంటి గంగా భవాని అమ్మవారి ఆలయాన్ని భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ప్రకాశ రావు, విజయలక్ష్మి, కామేశ్వర రావు, బాల రాజుల ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈఓ పి కార్తిక్, ఆలయ కమిటీ చైర్మన్ కోసనా గురు బ్రహ్మంలు ఆలయంలో భక్తుల సౌకర్యాలను పర్యవేక్షించారు.

ఎన్నికల హామీలు అమలు చేయాలి

- 19న పొదిలిలో ఏఐఎస్ఎఫ్ ప్రకాశం 20వ జిల్లా మహాసభలు
- 27, 28, 29, 30 తేదీల్లో విజయనగరంలో రాష్ట్ర మహాసభలు
- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కుల్లాయిస్వామి

విశాలాంధ్ర-ఒంగోలు : ఎన్నికలలో విద్యార్థులకు ఇచ్చిన హామీలు ఎన్డీఏ ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కుల్లాయిస్వామి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ప్రకాశం జిల్లా ఒంగోలు పట్టణంలో సిపిఐ కార్యాలయం నందు పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథి కుల్లాయి స్వామి మాట్లాడుతూ ఈనెల 19వ తేదీన పొదిలిలో ప్రకాశం జిల్లా 20వ మహాసభలకు విద్యార్థిని విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని, అదేవిధంగా నవంబర్ 27, 28, 29, 30 తేదీలలో విజయనగరంలో జరుగుతున్న ఏఐఎస్ఎఫ్ 49వ రాష్ట్ర మహాసభలకు విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపైన విద్యార్థులోకం సమరశీల పోరు సాగించాలని పేర్కొన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం ఎన్నికలలో విద్యార్థులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. యువగలం పాదయాత్రలో నారా లోకేష్ విద్యార్థులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ పీజీ ఇంజనీరింగ్ విద్యార్థులకు పెండింగ్లో ఉన్న ఫీజు రీయంబర్స్మెంట్ వసతి దీవెన బకాయలు తక్షణమే విడుదల చేసి విద్యార్థుల ఇబ్బందులు తీర్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేసి విద్యార్థులు ఆకలి కేకలు తీర్చాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ హాస్టల్ విద్యార్థుల సమస్యలు తీర్చి పెండింగ్లో ఉన్న మెస్ ఛార్జీలు కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలని కోరారు. శిథిల వ్యవస్థలోకి చేరిన ప్రభుత్వ హాస్టల భవనాలు నూతన భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. మేం అధికారంలోకి వస్తే ఎంతమంది బిడ్డలు ఉంటే అంతమందికి 15000 జమ చేస్తామని ఇచ్చిన మాటను ఎన్డీఏ ప్రభుత్వం గాలికి వదిలేసిందని మండిపడ్డారు. ప్రకాశం జిల్లా ఒంగోలు పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల డిగ్రీ కళాశాల లేకపోవడం బాధాకరమన్నారు. నూతనంగా జిల్లా కేంద్రం కాబోతున్న మార్కాపురంలో కూడా ప్రభుత్వ జూనియర్ డిగ్రీ కళాశాల లేదని తెలిపారు. ప్రకాశం జిల్లాలో ఉన్న ఎనిమిది నియోజకవర్గ కేంద్రాలలో డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేయాలన్నారు. 38 మండల కేంద్రాలలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి రాష్ట్రంలో ప్రతి జిల్లా కేంద్రంలో విశ్వవిద్యాలయాలు ఉన్నప్పటికీ ప్రకాశం జిల్లాలో ఒంగోలు పట్టణంలో ప్రకాశం యూనివర్సిటీ ఏర్పాటు చేసినప్పటికీ వాటికి సొంత భవనం లేక హాస్టల్ వసతి కల్పించాలన్నారు. విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించి విద్యార్థులను పెంచి పూర్తిస్థాయి యూనివర్సిటీకి ప్రభుత్వం నిధులు కేటాయించి యూనివర్సిటీని అభివృద్ధి చేయాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విద్యారంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం ప్రకాశం జిల్లాలో పొదిలి కేంద్రంలో మహాసభలకు విద్యార్థులు పెద్ద సంఖ్యలో విజయవంతం చేయాలని విద్యార్థుల్లోకానికి పిలుపునిచ్చారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు ఆంజనేయులు ప్రకాశం జిల్లా నాయకులు పవన్ కుమార్ కార్తీక్ జయంత్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

- జార్జి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు
- చెన్నై నుండి వెలిగండ్లకి డాక్టర్ల రాక
- ఉచితంగా కళ్ళజోళ్లు, ఈసీజీ, ఏకో ఒంటి పరీక్షలు

విశాలాంధ్ర-వెలిగండ్ల : జార్జ్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వెలిగండ్లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. చెన్నై నుండి వెలిగండ్లకు వైద్యులను పిలిపించి ఉచితంగా పేదలకు వైద్యం అందించాలని ట్రస్ట్ అధ్యక్షులు తాతపూడి దేవ సహాయం సంకల్పించారు. వృత్తిరీత్యా ఉపాధ్యాయుడు అయినప్పటికీ పేద ప్రజలకు ఖరీదైన వైద్యాన్ని అందించేందుకు తన స్వగ్రామం మండలంలోని గోకులం కావడంతో మండల ప్రజానీకానికి సేవ చేసి ప్రజల మనలను పొందాలని లక్ష్యముతో శిబిరం ఏర్పాటు చేశారు. మండలం నుండి దాదాపు 600 మంది ప్రజలు రకరకాల సమస్యలతో క్యాంపు వద్దకు రావటంతో వారిని తన అనుచరులతో తాను దగ్గరుండి వైద్య పరీక్షలు చేయించి వారికి కావలసిన మందులను ఉచితంగా అందించారు. ఇందులో కంటి పరీక్షలకు 157 మంది, ఎకో 370, గుండె సంబంధిత పరీక్షలకు 56 సర్జరీ 76 కళ్ళజోళ్ళు 36 మందికి పరీక్షల నిర్వహించి వారికి తగు సూచనలు చేశారు. ఈ క్రమంలో ముందుగా కనిగిరి ప్రాంతానికి చెందిన వైద్య నిపుణులు డాక్టర్ పెరుగు మురళీకృష్ణ చేతుల మీదుగా వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.

నిరంతరం పేద ప్రజలకు సేవ చేస్తా : పేద ప్రజలకు నిరంతరం సేవలు అందిస్తూనే ఉంటామని జార్జ్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు దేవ సహాయం అన్నారు. ప్రజలు ఎదుర్కొనే ఆరోగ్యపరమైన సమస్యలు నేడు వైద్యరంగంలో ఖరీదైందని ఆ విషయాన్ని గ్రహించి వెలిగండ్ల మండలంలో పేద ప్రజల కొరకు ఈ క్యాంపును ఏర్పాటు చేయటం జరిగిందని అన్నారు ఈ క్యాంపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

స్వాములకు దారపనేని అన్న ప్రసాద వితరణ

విశాలాంధ్ర-పామూరు : పట్టణంలో వెలసి ఉన్న హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానంలో ఆదివారం కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ అయ్యప్ప, శివ, భవానీ, ఆంజనేయ స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి సంవత్సరము నవంబర్ 17వ తేదీన అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని దారపనేని తెలిపారు. అయ్యప్ప స్వామి దేవస్థానం చైర్మన్లు గుత్తి వెంకటరాజా, కావిటి వెంకట సుబ్బయ్య, దేవస్థానం ప్రధాన అర్చకులు చిమట పట్టాభి స్వామి దారపనేనికి అయ్యప్ప స్వామి వారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. అదే విధంగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్దన్ రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. జనార్దన్‌రావును పండితులు ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. గుత్తి వెంకటరాజా, కావిటి వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ పామూరు పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవస్థానానికి శాశ్వత అన్నదానం కోసం విశేషంగా 2018 సంవత్సరంలో 26 లక్షలు విరాళాలు సేకరించి ప్రతి సంవత్సరము రెండు నెలలు ఉచిత అన్నదానం నిర్వహించడానికి సహాయ సహకారాలు అందించిన దారపనేని చంద్రశేఖర్‌కు ఆ అయ్యప్ప స్వామి వారి కృపా కటాక్షములు ఎల్లవేళలా ఉంటాయని ఆకాంక్షించారు. దారపనేని రాజేంద్ర, నరసింహ నాయుడు, మోరు బోయిన గిడ్డయ్య యాదవ్, పోక వినోద్, యరసింగ్ రాయుడు, మట్లే రాహుల్ యాదవ్, ఓగూరి నరసింహారావు, కంబాల రోశయ్య, వాయినేని వైట్ మాల్యాద్రి, వివిధ మాలలు ధరించిన స్వాములు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

వ్యక్తిత్వ వికాసానికి క్రీడలు దోహదం

డాక్టర్ జి.కరుణా సాగర్

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : వ్యక్తిత్వ వికాసానికి దోహదపడే క్రీడలు విద్యలో అంతర్భాగాలని,విద్యార్థులు ఈ సూత్రాన్ని అనుసరించి తమ అభిరుచి ఉన్న క్రీడల్లో నిత్యం సాధన చేయాలని ఆచార్య ఎన్.జి రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ జి.కరుణా సాగర్ పేర్కొన్నారు.ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం 2024-25 వార్షిక రెండో దశ అంతర్ కళాశాలల క్రీడా, సాంస్కృతిక,సాహిత్య పోటీల ప్రారంభోత్సవ సభలో ముఖ్యఅతిథిగా పాల్గొని పోటీలను ప్రారంభించారు. విశ్వ విద్యాలయం క్రీడలను ప్రోత్సహించేందుకు విశేషంగా కృషి చేస్తున్నదన్నారు.విద్యార్థులకు కావలసిన మౌలిక అవసరాలను గుర్తించి క్రీడా ప్రాంగణాలను అభివృద్ధి చేయడమే కాక వారికి తగిన వసతులను సమకూరుస్తుందన్నారు. విద్యార్థులు క్రీడలను తమ రోజువారీ జీవితంలో భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.గౌరవ అతిథిగా పాల్గొన్న యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా, గుంటూరు డిప్యూటీ జనరల్ మేనేజర్ ఎస్.జవహర్ మాట్లాడుతూ విద్యార్థి జీవితం అపురూపమైనదని విద్యార్థులు కాలాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగాధిపతి డాక్టర్. రవికాంత్ రెడ్డి రాబోయే కాలంలో ఐ.సి.ఏ.ఆర్ నిర్వహించే పోటీల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించాలని ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పి.ప్రసూనారాణి,డాక్టర్ ఎన్.టి.ఆర్.కాలేజ్ ఆఫ్ ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం.సర్దార్ బేగ్,కాలేజ్ ఆఫ్ అగ్రికల్చరల్ ఇంజినీరింగ్ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ డి.డి.స్మిత్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా సాయిబాబా వార్షికోత్సవం

విశాలాంధ్ర - బల్లికురవ : మండల పరిధిలోని నక్కబొక్కల పాడు గ్రామంలోని హనుమాన్ సాయి ధ్యాన మందిరం వద్ద వేంచేసి ఉన్న షిర్డి సాయిబాబా ఆలయ 18వ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవం సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు.భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు అధిక సంఖ్యలో పాల్గొని ఉదయం నుంచి ప్రత్యేక పూజలు,అభిషేకాలు,హోమాలు నిర్వహించారు. ఆలయ వార్షికోత్సవం సందర్భంగా 5000 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

గ్రంథాలయానికి మైక్‌సెట్ వితరణ

విశాలాంధ్ర - అద్దంకి : రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సీనియర్ రొటేరియన్ సృజన అధ్యక్షులు గాడేపల్లి దివాకర దత్తు,జ్యోతిష్మతి సౌజన్యంతో ఆదివారం స్థానిక శాఖ గ్రంథాలయానికి మైక్ సెట్ బహూకరించారు. రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య,మల్లాది శ్రీనివాసరావు, దేవపాలన,గ్రంథ పాలకుడు చుండూరి సుగుణ రావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీకృష్ణదేవరాయ సేవా సమితి ఆధ్వర్యంలో వనసమారాధన

విశాలాంధ్ర - చెరుకుపల్లి : శ్రీకృష్ణదేవరాయ సేవా సమితి గోవాడ వారి ఆధ్వర్యంలో ఆదివారం వనసమారాధన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆత్మీయ అతిథులుగా ప్రముఖ హైకోర్టు న్యాయవాది జనసేన అధికార ప్రతినిధి కన్నా రజిని ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ చందు రామారావు,కరస్పాండెంట్ విజయలక్ష్మి,సంజీవని మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆర్థోపెడిస్టు డాక్టర్ కమ్మెల హరీష్,జాతీయ కాపు నాయకులు కన్నా మురళీ కృష్ణ,ప్రముఖ వ్యాపార వేత్త సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.ఏ సామాజికవర్గమైన ఆర్థిక పరిపుష్టి కలిగినప్పుడే అభివృద్ధిలోకి వస్తుందని వక్తలు తెలిపారు.ఉభయ తెలుగు రాష్ట్రాల్లో అధిక సంఖ్యకులుగా ఉన్న కాపులు ఇప్పటికీ అన్ని రంగాలలో వెనుకబడి ఉండటానికి కారణం రాజకీయ ఆర్థిక స్వావలంబన లేకపోవడమేనన్నారు. అంతే కాకుండా సామాజిక వర్గంలోని అందరూ తమ తమ పిల్లలను విద్యావంతులను చేయాలని కేవలం విద్య ద్వారా మాత్రమే అభివృద్ధి సాధ్య మన్నారు. కాపు సామాజికవర్గంలో ఉన్న ధనవంతులు విద్యావేత్తలు వ్యాపారవేత్తలు దిగువనున్నవారికి చేయూతనిచ్చి ఆదుకున్నప్పుడు అభివృద్ధి వేగవంతంగా జరుగుతుందన్నారు.అందరూ సంఘటితంగా ఉంటే హక్కులను సాధించుకోవచ్చుని అభిప్రాయం తెలిపారు.ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామాల నుండి కూడా అధిక సంఖ్యలో కాపులు హాజరై వన సమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు.

నేడు కారంచేడులో 104 వైద్య సేవలు

విశాలాంధ్ర - కారంచేడు : మండలంలోని జరుబులవారిపాలెం గ్రామంలోని సచివాలయం పరిధిలో సోమవారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు 104 మొబైల్ వాహనం ద్వారా వైద్య సేవలు అందించబడతాయని 104 డిఈఓ బాజీ తెలియజేశారు. సచివాల యం పరిధిలోని ప్రజలందరు తమ యొక్క గుర్తింపు కార్డులను వెంట తీసుకుని వచ్చి వైద్య సేవలుపొందాలని డిఈఓ బాజీ తెలియజేశారు.

వైభవంగా మల్లికార్జునస్వామి విగ్రహ ప్రతిష్ఠ

విశాలాంధ్ర - పర్చూరు : మండలంలోని అన్నంబొట్లవారిపాలెంలో నూతనంగా నిర్మించిన శ్రీగంగా భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. కార్యక్రమానికి వేలాది మంది భక్తులు తరలి రావడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.స్వామివారి విగ్రహాలతో పాటు ఆదివారం ధ్వజస్తంభ ప్రతిష్ఠ కూడ జరగడంతో భక్తులతో ఆలయం కిక్కిరిసి పోయింది. ఆలయంలో వచ్చిన మహిళా భక్తులు ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.అనంతరం అందరికి అన్నదానం చేశారు. కార్యక్రమంలో హై కోర్టు న్యాయమూర్తి కె.సురేష్ రెడ్డి,చిలకలూరిపేట జూనియర్ సివిల్ జడ్జి కె.నరేంద్ర రెడ్డి,చీరాల జూనియర్ సివిల్ జడ్జి నిషాద్ నాంచ్,హిందూ ధార్మిక పరిషత్ అధ్యక్షులు బూచేపల్లి సత్యనారాయణ ఆయన సతీమణి లాలితాంబ,కమిటీ సభ్యులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర - యద్దనపూడి : ఏలూరి చారిటబుల్ ట్రస్ట్,నోవా అగ్రి గ్రూప్స్ ఆధ్వర్యంలో శంకర్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఆదివారం యద్దనపూడి జిల్లా పరిషత్‌హై స్కూల్లో నిర్వహించిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది.వైద్య శిబిరానికి మొత్తం 672 మంది హాజరు కాగా 219 మందిని కంటి శస్త్ర చికిత్సకు వైద్యులు రైఫర్ చేశారు. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆదేశాల మేరకు క్యాంపుకు హాజరైన మహిళలకు పురుషులకు వేరువేరుగా ప్రత్యేక ఓపి కౌంటర్లు ఏర్పాటు చేశారు.పురుషులకు మహిళలకు వేర్వేరుగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు.క్యాంపులో ప్రత్యేక వైద్య బృందం రక్త, బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించారు.తొలిత స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి,ఏలూరి నాగేశ్వరరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా ప్రజలకు నిరంతరం ఎమ్మెల్యే ఏలూరి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. ప్రజాఆరోగ్యం పట్ల ఒక బాధ్యతగా ప్రతి నెల ఎమ్మెల్యే మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తూ ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారన్నారు. అనంతరం క్యాంపుకు హాజరైన వారికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. యద్దనపూడి మండలం మండల పార్టీ అధ్యక్షుడు రంగయ్య చౌదరి,కనపర్తి నాగేశ్వరరావు,గుదే తారక రామారావు,రావిపాటి సీతయ్య, కొరటాల వంశీకృష్ణ,కోయ సతీష్,వజ్జా సుబ్బరామయ్య, సింగు చంద్రశేఖర్,కర్లపూడి నారాయణ స్వామి,సూరిశెట్టి శ్రీనివాసరావు,షేక్ బాజీ, కొండల రాయుడు, సతీష్,ఈరప్పనేని వాసు, వంకాయలపాటి సుబ్బారావు,వరదా, దరువూరి వీరయ్య చౌదరి,నిమ్మల సాంబశివ రావు సోమేపల్లి బాబు పాల్గొన్నారు.

71వ అఖిల భారత సహకార వారోత్సవాలు

విశాలాంధ్ర - కారంచేడు : మండలంలోని ఆదిపూడి గ్రామంలో గల ప్రాథమిక సహకార సంఘ కార్యాలయంలో ఆదివారం 71వ అఖిల భారత సహకార వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు.ముందుగా కోఆపరేటివ్ ఎడ్యుకేషన్ ఇనిస్పెక్టర్ జి.శ్రీనివాసు జెండా ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.తదుపరి అయన ప్రసంగిస్తూ సప్తవర్ణాల ఈ జెండా సహకార సప్త సూత్రాలకి ప్రతీక అన్నారు.తదుపరి వక్తలు ప్రసంగిస్తూ 300 మంది సభ్యులు ఉన్న ఆదిపూడి సహకార సంఘం రైతులకు సేవలందించటంలో అన్ని విధాలుగా ముందుంటుందని ఆ యొక్క సేవలను ప్రతి ఒక్క సభ్యుడు అందుకోని ప్రగతి పథంలో నడుస్తారని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సహకార సంఘ సభ్యులు, అధికారులు సహకార సంఘం యొక్క సూత్రాలకు కట్టుబడి సంఘం యొక్క అభ్యున్నతికి పాటుపడతామని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిజిస్ట్రార్ లేళ్ళ సుధాకర్ ,పర్సనల్ ఇంచార్జి కెవి రమణ, బ్రాంచ్ మేనేజర్ కె.వెంకటేశ్వర్లు,గ్రామ నాయకులు కె.చంద్రశేఖర్,మాదాల సుబ్బారావు, దాసరి మల్లేశ్వరరావు, వి.రాజశేఖర రెడ్డి,కొల్లా ఉమామహేశ్వరరావు, సహకార సంఘ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

కవి సమ్మేళనం

విశాలాంధ్ర - చీరాల : 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ఆది వారం కవి సమ్మేళనం నిర్వహించామని,కవులు తమ కవిత్వాలతో ఆహూతులను ఆకట్టుకునేందుకు కృషి చేశారని గ్రంథ పాలకురాలు దండమూడి ధనమ్మ అన్నారు.ఈ కార్యక్రమంలో కవులు వడలి రాధాకృష్ణ,మంత్రి కృష్ణ మోహన్,మెడబలిమి లూకా,పవని భాను చంద్ర మూర్తి,పవని సురేష్ చంద్ర మూర్తి,కుర్రా రామారావు,ఆకురాతి ద్రాక్షాయిని,క్విజ్ మాస్టర్‌గా పవని భాను చంద్రమూర్తి వ్యవహరించగా,లూకా,చుండూరి కృష్ణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

రామ్మూర్తి నాయుడు మృతికి సంతాపం

విశాలాంధ్ర - రేపల్లె : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోదరుడు చంద్రగిరి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడు మృతికి పట్టణ టీడీపీ నాయకులు,కార్యకర్తలు ఘనంగా నివాళులర్పించా రు.ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సంద ర్భంగా జరిగిన కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షులు గోగినేని పట్టాభి రామారావు, దాసరి అమర్నాథ్,వెనిగళ్ళ శివ సుబ్రహ్మణ్యం, పి.సాయిబాబు, వై.రంగారావు, రేపల్లె సురేష్, మేక రామకృష్ణ,పరుచూరి విజయ్ కుమార్, సాయి, ఎం వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు విజ్ఞాన సోపానాలు

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : గ్రంథాలయాలు విజ్ఞాన సోపానాలు అని పిట్టలవానిపాలెం శాఖా గ్రంథాలయ అధికారి మోర్ల శ్రీనివాసరావు అన్నారు. 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ఆదివారం పిట్టలవానిపాలెం శాఖ గ్రంథాలయంలో విద్యార్థులకు డ్రాయింగ్, మ్యూజికల్ చైర్స్ పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజ్ఞాన సముపార్జనకు గ్రంథాలయాలు ఎంతగానో దోహదపడతాయని చెప్పారు. ప్రపంచంలోని ఎన్నో గొప్ప విషయాలను తెలుసుకునేందుకు,నేర్చుకునేందుకు పుస్తక పఠనంకై గ్రంథాలయాలు అవసరం అన్నారు.ప్రతి ఒక్కరూ పుస్తకాలు చదివినప్పుడే విజ్ఞానం పెంపొందుతుందని పేర్కొన్నారు.గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా నిర్వహించే కార్యక్రమాలలో విద్యార్థులు,యువత, పాఠకులు పాల్గొనాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మున్నం చిన్న సుబ్బారెడ్డి, దేగల అంజనేయ రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర-సంతనూతలపాడు : స్థానిక గ్రంథాలయం నందు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు భాగంగా ఆదివారం గ్రంథ పాలకులు కే సత్యనారాయణ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు ఈ పోటీలలో 20 మందిపైగా విద్యార్థులు హాజరయ్యారు. న్యాయ నిర్ణేతలగా ఎస్ రంగనాయకులు వ్యవహరించారు. ఈ పోటీలలో కవి సమ్మేళనాలు సెమినార్ రచయిత సందేహాలు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థులు పాఠకులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య వనసమారాధన వేడుకలు

విశాలాంధ్ర-సంతనూతలపాడు : స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపము నందు కార్తీక మాసంను పురస్కరించుకొని ఆదివారం ఆర్యవైశ్య కళ్యాణ మండపం కమిటీ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య వన సమారాధన వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా సత్యనారాయణ స్వామి వ్రత పూజలు పూజారి అర్చకులు గూడ శివరామకృష్ణ గూడ సాయిరాం చేశారు. ఈ పూజలో పలువురు దంపతులు పీట్లపై కూర్చున్నారు. అందుకు ఉభయదాతలు శ్రీఘాకొల్లి సత్యనారాయణ మద్ది నరసింహారావు నీలిశెట్టి అపర్ణ వెంకట శేషమ్మ శ్రీఘాకొల్లి లక్ష్మి ,చూండూరి రామానుజయ్య , పద్మావతి, _ వెంకటేశ్వర్లు ఓబుల శెట్టి,ప్రతాపు శ్రీఘాకొల్లి వెంకట సుబ్బారావు, కోటేశ్వ రరావు, వెంకట శేషగిరిరావు గ్రంధి లక్ష్మం ప్రసాదు. నీలి శెట్టి వెంకటేశ్వర్లు మర్లపూడి శ్రీనివాసరావు ఈ కార్యక్రమాన్ని వ్యవహరించారు వ్యవహరించారు. ఆర్యవైశ్య నాయకులు వేమ మల్లేశ్వరరావు బొబ్బిశెట్టి అంజనేయులు శ్రీఘా కొల్లి సత్యనారాయణ చిన్న వెంకట సుబ్బారావు చిన్నిమధు పాల్గొన్నారు.

వైసీపీ ప్రతిపక్ష పాత్ర పోషించడంలో విఫలం

-కాంగ్రెస్ పార్టీ నే ప్రత్యామ్నాయం
-కాంగ్రెస్ పార్టీ ఒంగోలు ఇన్‌ఛార్జి బిఆర్ గౌస్

విశాలాంధ్ర-ఒంగోలు: రాష్ట్రం లో ప్రతిపక్ష పార్టీ అయినా వైసీపీ ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషించ దంలో విఫలమైందని, అలాగే సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామని మేనిఫెస్టోలో పెట్టి వాటిని అమలు చేసే విషయంలో అధికార కూటమి ప్రభుత్వం మాట తప్పి ప్రజలను మోసం చేసిందని, మహిళలకు ఇస్తానన్న ఉచిత బస్సు ప్రయాణం, నిరుద్యోగులు ఇస్తా అన్న నిరుద్యోగ భృతి ఇవ్వకపోగా ఈరోజు విద్యుత్ చార్జీలు పెంపుతో మధ్య తరగతి జీవితాలపై తీవ్రమైన భారాన్ని మోపారని పై అంశాలన్నిటిలో ప్రభుత్వాన్ని నిలదీసి కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ చేపడుతుందని, రాబోయే రోజులలో ఈ రాష్ట్రంలో ప్రతిపక్ష పాత్ర కాంగ్రెస్ పార్టీ పోషిస్తుందని , ప్రజలకు ఎక్కడ సమస్యలు ఉంటే అక్కడ ఉంటామని కాంగ్రెస్ పార్టీ ఒంగోలు నియోజకవర్గ ఇన్చార్జ్ బి ఆర్ గౌస్ అన్నారు.ఆదివారం ఒంగోలు రూరల్ మండల అధ్యక్షులు తెలగలపూడి బుజ్జి ఆధ్వర్యంలో జరిగిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల సమావేశానికి బిఆర్ గౌస్ ముఖ్య అతిథిగా విచ్చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతి త్వరలో ఒంగోలు నియోజకవర్గంలోని మండల కమిటీల ప్రక్రియను పూర్తి చేస్తామని, అదేవిధంగా రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికలకు ఇప్పటినుండే కార్యకర్తలను సంసిద్ధులను చేస్తామని, లౌకికవాదులు, కాంగ్రెస్ పార్టీ భావజాలం మీద, ప్రజాస్వామ్యం మీద గౌరవం ఉండి కాంగ్రెస్ పార్టీలో కొనసాగాలనుకునే వారందరినీ పార్టీలోకి ఆహ్వానిస్తున్నామని, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంతో పాటు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని అన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ కార్యనిర్వాహక అధ్యక్షులు వుద్దండి మల్లికార్జున రావు, జిల్లా ఐఎన్టీయూసీ అధ్యక్షులు ఉంగరాల శ్రీనివాసరావు, ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాయపాటి గిడియన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దండుప్రోలు ప్రసాద్, షేక్ కరీం భాష పాల్గొన్నారు.

యూటీఎఫ్ నూతన కార్యవర్గ ఎన్నిక

యూటీఎఫ్ గౌరవ సలహాదారులుగా ఏ.సింగరయ్య, డి.లక్ష్మయ్య

విశాలాంధ్ర-కురిచేడు : కురిచేడు మండల యూటీఎఫ్ స్వర్ణోత్సవ మహాసభ మండల అధ్యక్షులు అన్నం శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన ఎంపీ డీవో కార్యాలయంలో ఆదివారం నిర్వహించడం జరిగింది. ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా వచ్చిన జిల్లా యూటీఎఫ్ అధ్యక్షులు ఓ వీరారెడ్డి మాట్లాడుతూ నూతన ప్రభుత్వం పై ఎన్నో ఆశలు పెట్టు కున్న ఉద్యోగులు ఉపాధ్యాయులు పెన్షనర్లు గురించి ప్రభుత్వం కనీసం ఆలోచించకపోవడం అన్యాయమని అన్నారు. గత ఆరు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయులు పెన్షన్ కరువు భత్యం అరియర్లు దాదాపుగా 22 వేలకోట్ల రూపాయలు వెంటనే చెల్లించాలని అయ్యార్ ప్రకటించి పీఆర్సీ కమిటీ వెంటనే నియమించాలని అన్నారు. సీపీఎస్ రద్దు చేసి ఓపిఎస్ ప్రవేశపెట్టాలన్నారు. బదిలీలు ప్రమోషన్‌లో నిర్దిష్ట చట్టం చేసి వేసవిలో పూర్తి అయ్యేలా బాధ్యతలు తీసుకోవాలన్నారు. యూటీఎఫ్ సీనియర్ నాయకులు మీగడ వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ గత 50 సంవత్సరాల కాలంలో ఉపాధ్యాయులు హక్కులు నెరవేర్చేలా అనేక పోరాటాలు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు టి రాజశేఖర్ వెంకటరెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం యూటీఎఫ్ నూతన మండల కమిటీ ఎన్నుకోవడం జరిగింది గౌరవ సలహాదారులుగా ఏ సింగరయ్య, డి లక్ష్మయ్య గౌరవ అధ్యక్షులుగా ఎస్ కే ఖాదరవల్లి అధ్యక్షులు అన్నం శ్రీనివాస్ రెడ్డి ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాసరావు అసోసియేట్ అధ్యక్షులు డి జానుబాబు మహిళా సహ అధ్యక్షురాలు హిల్డా నైటింగేల్ కోశాధికారిగా కె పూర్ణచంద్రరావు ఎన్నుకున్నారు.

లక్ష బిల్వర్చన అమ్మవారికి కుంకుమ పూజ

విశాలాంధ్ర-కురిచేడు : స్థానిక జ్ఞాన ప్రసూనాంబ సమేత కాళహస్తీశ్వర ఆలయంలో ఆదివారం బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో లక్ష బిల్వార్చన అమ్మవారికి కుంకుమ పూజ కార్యక్రమం జరిగాయి. స్వామివారికి ఏకాదశ రుద్రాభిషేకం లక్ష బిల్వార్చన అమ్మవారికి కుంకుమ పూజ కార్యక్రమం జరిగాయి. స్వామి అమ్మవార్ల ఫోటోలను బ్రాహ్మణ సంఘం కమిటీ వారు ఆవిష్కరించారు. అనంతరం బ్రాహ్మణ సమారాధన జరిగింది. ఈ కార్యక్రమంలో 400 మందికి పైగా బ్రాహ్మణ బంధుమిత్రులు హాజరై పూజా కార్యక్రమం పాల్గొంచుకున్నారు.

రామ్మూర్తి నాయుడు చిత్రపటానికి ఘన నివాళులు

విశాలాంధ్ర-సంతనూతలపాడు : రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు తమ్ముడు మరియు చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడు పొందుతూ ఆకస్మిక మృతి చెందటం పట్ల ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి సంతాపం వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో టిడిపి మండల పార్టీఅధ్యక్షులు మద్దినేని హరిబాబు గ్రామ పార్టీ అధ్యక్షులు బొడ్డు శంకర్ తెలుగు యువత అధ్యక్షులు ముప్పరాజు శ్రీనుసరావు బాపట్ల పార్లమెంట్ టిఎన్టియుసి ఆర్గనైజేషన్ సెక్రటరీ పావులూరి నారాయణ స్వామి చౌదరి మండల టిఎన్టియుసి అధ్యక్షులు మందాడి వెంకటేశ్వర్లు చిట్టెం శెట్టి శ్రీనివాసరావు నల్లగట్ల సుబ్బారావు చెరుకూరి బోస్ మార్పుడి అంజయ్య బొడ్డు నాగార్జున పెరికల మోహన్ తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు : మార్కాపురం

E.A.424/22, E.P.44/2020
O.S.243/2005

గొలమారి శంకర్రెడ్డి (మృతుడు) వారి వారసులు
గొలమారి శివకుమారి మరియు ఇతరులు .... పిటిషనర్లు
మరియు
షేక్ జిందేషా మదార్ వలి ... రెస్పాండెంట్

నోటీసు

షేక్ జిందేషా మదార్ వలి, తండ్రి మహబూబ్ రికార్డు అసిస్టెంటు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గొట్లగట్టు గ్రామం, కొనకనమిట్ల మండలం

పై నెంబర్ కేసును మీపై గొల్లమారి శంకరరెడ్డి మీ బీతము జప్తునకు వేసి నిల్వలో ఉండగా 14-12-2021న మరణించడముతో వారి వారసులైన గొలమారి శివకుమారి మరియు ఇతరులు పిటిషను దాఖలు చేయగా గౌరవనీయులైన కోర్టువారు మీకు నోటీసు ఆర్డరు చేయగా నోటీసులు మీరు తీసుకోకుండా పలుమార్లు తిప్పి పంపటముతో కోర్టువారు ఈ పేపరు ప్రకటన ద్వారా ఆర్డరు వేసి ఉన్నారు. కావున మీరు ఈ పేపరు ప్రకటన చూసుకొని మీరు స్వయముగా కానీ, న్యాయవాది ద్వారా కాని పైన తెలిపిన గౌరవ న్యాయస్థానము నందు తేదీ : 29-11-2024న ఉదయం 10.00 గంటలకు హాజరు అయ్యి మీ అభ్యంతరములు తెలుపగలరు. అట్లుకాని యెడల పిటీషను మీ పరోక్షముంచు తీర్మానము చేయుదురు అని ఖండితముగా తెలియచేయడమైనది.

వాయిదా తేదీ : 29-11-2024

యు.రవీంద్రనాథ్, అడ్వకేట్
తర్లుపాడు రోడ్డు, మార్కాపురం
సెల్ : 9889285859

మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

H.M.O.P. No. 119/2024

గుడిపాటి చిరంజీవి .... పిటిషనర్
Vs
గుమ్మడిల ప్రియాంక .... రెస్పాండెంట్

To: గుమ్మడిల ప్రియాంక, భర్త గుడిపాటి చిరంజీవి, తండ్రి పిచ్చయ్య, నివాసం C/o రావులకొల్లు ఆంజనేయులు, ఇంటి నెం.178-2, వాటర్ ట్యాంక్ దగ్గర, కురిమెళ్ల గ్రామం, కంభం మండలం, ప్రకాశం జిల్లా.

పిటిషనర్ మీపైన పై నెంబర్ H.M.O.P ని హైకోర్ట్ నందు కేసు దాఖలు చేసి ఉన్నందున ఆ కేసులో మీకు శ్రీకోర్ట్ వారు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను మీకు చేరసందున మీ హాజరు నిమిత్తం శ్రీకోర్టు వారు తేది: 22-11-2024కి వాయిదా వేసి ఉన్నారు. కావున సదరు తేదీన ఉదయం 10.30 గంటలకు మీరు స్వయంగా గాని, లేదా లాయరు గారి ద్వారా గాని శ్రీ కోర్టు వారి ముందు హాజరై పై కేసులో మీ అభ్యంతరములు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది: 22-11-2024

శ్రీ జి.ఎన్. నవీన్ కుమార్, అడ్వకేట్
మార్కాపురం, ప్రకాశం జిల్లా
సెల్ : 9000450215

అనాధ శవయాత్రను అడ్డుకున్న ఎస్సై కృష్ణ పావని

-మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు

- దళిత నేత నీలం నాగేంద్రరావు

విశాలాంధ్ర-ఒంగోలు: టెర్రరిస్టు శవయాత్రను అడ్డుకున్నట్టు కర్ణాటక అనాధ యశోద శవయాత్రను అడ్డుకున్న ఒంగోలు తాలూకా ఎస్సై కృష్ణ పావని పై మానవ హక్కుల కమిషన్ తో ఫిర్యాదు చేస్తామని దళిత హక్కుల పరిరక్షణ సమితి నాయకులు నీలం నాగేంద్రరావు తెలిపారు. తన కార్యాలయంలో విలేకర్ల సమావేశం నీలం నాగేందర్‌రావు మాట్లాడుతూ కర్ణాటక నుంచి వచ్చి కొనకన మెట్లకు చెందిన ముత్తయ్య అనే మోసగాడు చేతిలో మోసపోయి పోలీస్ అలసత్వం వలన యశోద అను బంజారా యువతి ఒంగోలు లో మృతి చెందింది. మహిళ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి 45 రోజులుగా తిరిగి గత్యంతరం లేక చివరికి ఈనెల 11న ఒంగోలు ఎస్పీ ఆఫీసు వద్ద పెట్రోల్ పోసుకొని నిప్పు గవర్నమెంట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ ఈనెల 15న తేదీన మృతి చెందింది. పోలీస్ అధికారులు వాళ్ల బంధువులకు తెలియజేసిన శవాన్ని కూడా తీసుకెళ్లలేదు అని అన్నారు. ఒంగోలు మార్చురీ లో ఉన్న యశోద శవానికి తాము అంత్యక్రియలు చేస్తామని ఒంగోలు తాలూకా సిఐ అజయ కుమార్ కు శుక్రవారం రోజు తాము తెలిపామన్నారు .ఒంగోలు కమ్మ పాలెం స్మశానంలో శవానికి అంత్యక్రియలు జరపటానికి అంబులెన్స్ లో శవాన్ని తీసుకెళ్లడానికి,గుంట తీసి పూడ్చి పెట్టడానికి తాను ఫోన్ పే ద్వారా డబ్బులు కూడా చెల్లించామన్నారు. కానీ శుక్రవారం యశోద శవానికి పోస్టుమార్టం జరగలేదన్నారు. యశోద మరణానికి కారకుడైన ముత్తయును అరెస్టు చేయాలని ఫ్లెక్సీ తో నిరసన తెలుపుతుండగా ఒంగోలు తాలూకా ఎస్సై కృష్ణ పావని వీరంగం సృష్టించారన్నారు.ఘటన ఫోటోలు వీడియోలు పేపర్ కటింగ్ తో సహ మానవ హక్కుల కమిషనర్‌కు తాలూకా ఎస్సై పై ఫిర్యాదు చేస్తున్నామని నీలం నాగేంద్రరావు తెలిపారు .సమావేశంలో గిరిజన నాయకులు గంటా సుబ్బారావు,దేవరపల్లి రమణయ్య, కాకుమాను రవి, మక్కెన వరపు కుమార్ తదితరులు ఉన్నారు.

నారా రామ్మూర్తికి ఘన నివాళులు

విశాలాంధ్ర-తాళ్లూరు : మాజీ ఎమ్మెల్యే, సీఎం తమ్ముడు నారా రామ్మూర్తి నాయుడిని తాళ్లూరు మండల తెలుగు దేశం పార్టీ నాయకులు ఆదివారం ఘన నివాళులు అర్పించారు. స్థానిక ఎన్టీఆర్ భవన్‌లో ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. మండల పార్టీ అధ్యక్షుడు బొమ్మి రెడ్డి ఓబులురెడ్డి, ఎంపీపీ తాటికొండ శ్రీనివాస రావు, నాయకులు తూము శివనాగి రెడ్డి, రామయ్య, వేణుబాబు, లక్ష్మి నారాయణ, దాసు, పాలెం అంజి రెడ్డి, నాదెళ్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పుల్లలచెరువులో....

విశాలాంధ్ర-పుల్లలచెరువు : యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు సూచనల మేరకు పుల్లలచెరువు పట్టణంలోని ఎన్టీఆర్ సెంటర్ నందు సీఎంనారా చంద్రబాబు నాయుడు సోదరులు కీ.శే నారా రామ్మూర్తి నాయుడు చిత్రపటానికి పుల్లలచెరువు మండల టీడీపీ అధ్యక్షు లు పయ్యావుల ప్రసాద్, పూలమాలలు వేసి నివాళులర్పించారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

విశాలాంధ్ర-తాళ్లూరు : 43 సంవత్సరాల తర్వాత వికే ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు ఒక చోట కలుసుకున్నారు. చిన్న తనంలో వారి స్నేహం, బంధాలను గురించి నెమరు వేసుకున్నారు. ప్రస్తుతం వారి పరిస్థితుల గురించి వారి కుటుంబం, ఆర్థిక స్థితి గతుల గురించి చర్చించుకున్నారు. ఎంత ఎదిగినా ఒదిగి ఉంటూ తమ తోటి స్నేహితులకు సహాయం చెయ్యాలని నిర్ణయించుకున్నారు. తమకు చదువు చెప్పిన నాటి గురువులు వారి సేవలను గుర్తు చేసుకున్నారు. వివిధ డిపార్ట్ మెంట్స్‌లో వివిధ హోదాలో ఉండి కూడ తమ స్నేహం కోసం కొంత సమయం కేటాయించి అదే బంధాలను కొనసాగించటం నేడు తరానికి ఆదర్శనీయమని పెద్దలు వ్యాఖ్యానించారు. విద్యుత్ డీఈ మస్తాన్‌రావు, పారిశ్రామిక వేత్తలు ఎడమ కంటి లక్ష్మి రెడ్డి, పవన్ కుమార్, ఉపాధ్యాయుడు భూమా శ్రీనివాస రావు, రాజకీయ నాయకుడు ఇడమకంటి గురువా రెడ్డి, ఫోటో గ్రాఫర్ సుబ్బయ్య, సెరికల్చర్ ఉద్యోగి ఇడమకంటి అంజి రెడ్డి, నాగేశ్వరరావు, సుబ్రమణ్యంరెడ్డి, ఫాస్టర్ అబ్రహం లింకన్ మరో 20 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

ఆట పాటలతో సందడిగా గడిపారు.

సామాజిక చింతనాపరుడు ‘కొఠారి’

విశాలాంధ్ర-ఒంగోలు: సామాజిక ఆలోచనపరుడు విశ్వమాన సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కొఠారి జనార్దన్ సంస్మరణ సభ ఆదివారం జనార్దన్ మిత్రమండలి ఆధ్వర్యంలో ఒంగోలులోని కీర్తిశేషులు మెట్ల వెంకటసుబ్బయ్య రాఘవరాణిల స్మారక భవనం లో జరిగింది. ముందుగా జనార్దన్ చిత్రపటానికి పూలు వేసి వివిధ సంఘాల నాయకులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ఓపిడిఆర్ రాష్ట్ర అధ్యక్షులు చావలి సుధాకరరావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ చిన్నతనం నుండే అభ్యుదయ భావాలు కలిగిన జనార్దన్ 2024 నవంబర్ 5వ తేదీన మరణించడం బాధాకరమని అన్నారు. ప్రజాస్వామిక, సామాజిక కార్యక్రమాల్లో తన వంతు పాలుపంచుకుంటూ ఆ ఉద్యమాలకు సహకారం అందించడం మరువలేనిదని అన్నారు. న్యాయమూర్తి మెట్ల కృష్ణ మాట్లాడుతూ జనార్దన్ మరణం ప్రజాసంఘాల కార్యకలాపాలకు వెలితి అని అన్నారు. ముఖ్యంగా తమ కుటుంబంతో గత 40 సంవత్సరాలుగా అనుబంధం ఉందని మంచి నైపుణ్యత కలిగిన వ్యక్తి అని ఆకస్మిక మరణం దిగ్భ్రాంతి కలిగించిందని అన్నారు. విశ్వమాన సంక్షేమ సంఘం సభ్యులు సూర్య కుమారి మాట్లాడుతూ విశ్వమానవ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు జనార్దన్ తో కలిసి అనేక రకాల సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించామని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వమాన సంక్షేమ సంఘం అధ్యక్షులు పెసలు మస్తానావు, సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు చుండూరి రంగారావు, రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ పేరయ్య, సిపిఐ ఎంఎల్ రెడ్ స్టార్ జిల్లా కార్యదర్శి భీమవరపు సుబ్బారావు, బహుజన రచయిత మిరియం అంజిబాబు, విరసం అధ్యక్షులు పిన్నికి శ్రీనివాస్, సామాజిక రచయిత రెబ్బవరపు ఉదయ కుమార్, విశ్వమాన సంక్షేమ సంఘం నాయకులు శివ, బాబు, ఎస్.టి. యు నాయకులు ఆది నారాయణ, ప్రజాస్వామిక వాదులు ఆవుల సుబ్రహ్మణ్యం, చావల గోపి, కొఠారి మధు, మేకల ప్రసాద్, మహిళా నాయకురాలు షేక్ సిద్దాంబిలు పాల్గొన్నారు.

ఖాసీం మృతదేహానికి నివాళులు

విశాలాంధ్ర-కురిచేడు : స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో అటెండర్‌గా విధులు నిర్వహిస్తూ శనివారం రాత్రి ప్రమాదవశాస్తూ పొట్లపాడు గ్రామ సమీపంలో ప్రమాదానికి గురై చనిపోయిన అటెండర్ ఖాసింను దొనకొండలో అతని స్వగృహం నందు తహసీల్దార్ గద్దల రజని కుమారి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆర్ఐ నాగరాజు ఉన్నారు.

కంభం చెరువును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం

ఏపీటీడీసీ డైరెక్టర్ గంటా స్వరూప దేవి

విశాలాంధ్ర-కంభం : చారిత్రాత్మక కంభం చెరువును, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు, తాము పూర్తి బాధ్యతను తీసుకుంటున్నట్లు, ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా స్వరూప దేవి పేర్కొన్నారు. ఆదివారం మధ్యాహ్నం చెరువు కట్టమీద శ్రీకృష్ణదేవరాయ బలిజ సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన బలిజల కార్తీక వనభోజనం మహోత్సవ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె ప్రసంగిస్తూ కంభం చెరువును చూస్తుంటే తమకు గోదావరి, పాపికొండలు గుర్తుకు వస్తున్నాయని, దీనిని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దితే, ఈ ప్రాంతం వారికి ఎన్నో ఉపాధి అవకాశాలు కలుగుతాయని చెప్పారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ఏపీ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, మేనేజింగ్ డైరెక్టర్ ఆమ్రపాలి తదితరుల సహకారంతో వచ్చే వనభోజనాలలోగా ఒక కొలిక్కి తీసుకువస్తానని ఆమె హామీ ఇచ్చారు. బలిజ సంఘం అధ్యక్షులు తోట కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ కుప్పు రంగనాయకులు, అర్ధవీడు మండలాధ్యక్షుడు మేడూరి వెంకటరావు, బేస్తవారిపేట మండల అభివృద్ధి అధికారి ఆకుల వెంకట రంగనాయకులు, కొమరోలు పంచాయతీ ఈవో, దేవరశెట్టి బ్రహ్మయ్య, కంభం, బేస్తవారిపేట, అర్ధవీడు మండలాలకు చెందిన, పలువురు సర్పంచులు, మాజీ సర్పంచులు, బలిజ సామాజిక వర్గీయులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

చదరంగ పోటీలతో మేథోశక్తి పెంపొందించుకోవచ్చు

రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డాక్టర్ మొర్రి.పిచ్చయ్య

విశాలాంధ్ర-గిద్దలూరు : గిద్దలూరు నగర పంచాయతీ పరిధిలోని శాఖా గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా 3వరోజు అయిన శనివారం నాడు గ్రంథాలయ ఉద్యమానికి కృషిచేసిన యస్.ఆర్. రంగనాథన్, పాతూరి నాగభూషణం, అయ్యంకి వెంకట రమణయ్య, గాడిచర్ల హరి సర్వోత్తమరావుల చిత్రపటాలకు పుష్పాలంకరణ గావించడానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డాక్టర్ మొర్రి.పిచ్చయ్య చిత్రపటాలకు నివాళులు అర్పించారు. తదుపరి చదరంగా పోటీలను ప్రారంభించి ప్రసంగిస్తూ చదరంగంతో మేథోశక్తి పెంపొందించుకోవచ్చన్నారు. గ్రంథ పాలకులు ప్రసన్నకుమారి, విశ్రాంత ఉపాధ్యాయులు రామిరెడ్డి , వెంకట రామిరెడ్డి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. వివిధ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు పాల్గొని విజేతలుగా నిలిచారు. యాక్టివిటీ గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న డాక్టర్ ఎస్ ఆర్ రంగనాథన్ పోతులూరి నాగభూషణం అయ్యంకి వెంకటరమణయ్య మొదలైన వారిని స్మరిస్తూ వారి చిత్ర పటాలకు పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-ఒంగోలు: 57,వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు జిల్లా కేంద్ర గ్రంథాలయం నాల్గవ రోజు ఆదివారం క్విజ్ పోటీలు విద్యార్థులకు జూనియర్ సీనియర్స్ కరెంట్ జీకే, స్టాండర్డ్ జీకే నిర్వహించడం జరిగింది. న్యాయ నిర్ణయులుగా ఒంగోలు డిఆర్ఎం స్కూల్ టీచర్లు సిహెచ్ గౌరీ కుమారి, ఎన్ శ్రీనివాసులు వ్యవహరించారు. మధ్యాహ్నం 12 గంటలకు ముఖ్య అతిథులుగా టి రవికుమార్ డిడి మెప్మా ఒంగోలు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, సబ్జెక్ట్ పై అవగాహన పెంచుకోవడానికి గ్రంథాలయాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు.

గత సంవత్సర కాలంగా గ్రంథాలయ సభ్యత నమోదుకు పేద విద్యార్థులకు సభ్యత్వం కొరకు నగదు సమకూర్చున్న పి. పేరయ్య రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ గ్రంథాలయాలు సభ్యత్వం తీసుకొని పుస్తకాల చదువుతూ , అలవాటు చేసుకోవాలన్నారు. కాసు ఆదిలక్ష్మి కార్యదర్శి ముఖ్య అతిథులకు సన్మానంతో సత్కరించారు. పాఠకులకు విద్యార్థులకు మీడియా మిత్రులకు, తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు, పాఠశాలయజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు.

విశాలాంధ్ర epaper.visalaandhra.com సోమవారం 18 | నవంబరు | 2024

బాలల సంపూర్ణ వికాసమే లక్ష్యం

- ప్రిన్సిపల్ అయినంపూడి సుజాత

విశాలాంధ్ర - రేపల్లె : మెడికల్ అండ్ కల్చరల్ అసోసియేషన్ నిర్వహించిన డాన్స్ పోటీలలో అత్యున్నత ప్రమాణాలతో దినదిన ప్రవర్తమానం చెందుతున్న ఎస్ఎన్‌బిటిఎం టెక్నో స్కూల్‌కు చెందిన విద్యార్థులు అసాధారణ ప్రతిభను కనబరిచి పాల్గొన్న అన్ని విభాగాల్లోను ప్రథమ,ద్వితీయ బహుమతులు సాధించి పట్టణంలో విశిష్టత స్థానాన్ని పొందారని స్కూల్ ప్రిన్సిపల్ అయినంపూడి సుజాత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యా,క్రీడా,సాంస్కృతిక రంగాలలో అత్యుత్తమ శిక్షణను అందజేసి రేపల్లె పట్టణంలోనే కాకుండా జిల్లాలోనే అగ్రగామిగా నిలిచేలా తీర్చిదిద్దడం లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. విద్యార్థినుల ప్రతిభకు మెచ్చి వీక్షకులలోని పౌరుడు రూ.1,000 బహుమతిని వేదిక పైకి వచ్చి బాలికను అభినందిస్తూ అందజేశారని తెలిపారు. విద్యార్థులను అన్ని రంగాలలో తీర్చిదిద్దుతున్న తమ స్కూలు అత్యుత్తమ అధ్యాపక బృందంకు అభినందనలు తెలిపారు.అలానే తమ స్కూల్ కరస్పాండెంట్ స్కూల్ అభ్యున్నతి కోసం అహర్నిశలు పాటుపడుతున ఖాదర్ షరీఫ్‌ను అభినందించారు.

ఉండవల్లి శ్రీదేవికి సత్కారం

విశాలాంధ్ర - వేమూరు : రాష్ట్ర మెడికల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన జనసేన పార్టీ సీనియర్ నాయకులు చిల్లపల్లి శ్రీనివాస రావు,మాదిగ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన టీడీపీ నేత మాజీ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవిలను జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి సోమరౌతు అనురాధ దంపతులు కలిసి అభినందనలు తెలియజేశారు. దృశాలువతో సత్కరించి మెమెంటో అందజేశారు. కార్పొరేషన్ చైర్మన్‌లుగా బాధ్యతలు తీసుకున్న వారు ప్రజలకు ఉత్తమ సేవలందించి ప్రజల మన్నలతో పాటు అధినాయకుల మనల్ని పొందాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అనురాధ దంపతులకు చల్లపల్లి శ్రీనివాసరావు,శ్రీదేవిలు ఆశీస్సులు అందజేశారు.

దేశభక్తి గీతాలపై పోటీలు

విశాలాంధ్ర - కొల్లూరు : 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా కొల్లూరు శాఖా గ్రంథాలయంలో ఆదివారం సబ్ జూనియర్స్‌కు,జూనియర్స్‌కు,సీనియర్స్‌కు దేశభక్తి గీతాలు అంశంపై పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు ఎన్.శివరామకృష్ణ ఈవో అమర్తలూరు గ్రూప్ టెంపుల్స్,జి.మహేంద్ర విఏఏ దోనేపూడి,కె.ఆదినారాయణ సర్వేయర్ కిష్కింద పాలెం న్యాయ నిర్ణేతలుగా ఉన్నారు. సిహెచ్.వెంకటరత్నం విఆర్ఓ కిష్కింద పాలెం, గ్రంథాలయాధికారి రాంబాబు,విద్యార్థులు పాల్గొన్నారు.

వసతి గృహాలను మున్సిపల్ కమిషనర్ తనిఖీ

విశాలాంధ్ర - బాపట్ల : పురపాలక సంఘ పరిధిలోని పలు ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలను బాపట్ల మున్సిపల్ కమిషనర్ జి. రఘునాథ రెడ్డి ఆదివారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు.బీసీ బాలికల వసతి గృహం అగ్రహారం, బీసీ బాలుర వసతి గృహం ఎల్.ఐ.సి బిల్డింగ్ ప్రక్కన,ఎస్సీ బాలికల వసతి గృహం తనిఖీ చేశారు.విద్యార్థుల హాజరు పట్టికను పరిశీలించారు. హాస్టల్ వార్డెన్లను,సిబ్బందిని అడిగి వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు వడ్డించే భోజన పదార్థాల నాణ్యతను స్వయంగా పరిశీలించారు. మరుగుదొడ్లను పరిశీలించి ఎప్పటికప్పుడు శుభ్రపరచాలన్నారు.మార్కెట్ వద్ద గల ఎస్సీ బాలికల వసతి గృహంలో నిరూపయోగంగా ఉన్న అర్.ఓ వాటర్ ప్లాంట్‌ని బాగుచేసి తాగునీటికి ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. వసతి గృహల్లో తాగు నీరు,పారిశుధ్యం విషయంలో ఇబ్బందులు తలెత్తకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ప్రజారోగ్య విభాగ అధికారులను ఆదేశించారు. అనంతరం వివేకానంద కాలనీలోని మునిసిపల్ పార్కును ఆయన పరిశీలించి అక్కడ ఉన్న వాకర్‌లతో మాట్లాడి కల్పించాల్సిన సౌకర్యాల గురించి మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. పెయింటర్స్ కాలనీలోని మునిసిపల్ పార్కును ఆయన పరిశీలించి పార్కు సుందరీకరణకు అవసరమైన అంచనాలు తయారు చేయాలని ఇంజనీరింగ్ సిబ్బందిని ఆయన ఆదేశించారు. మునిసిపల్ ఇంజనీరింగ్ సిబ్బంది, శానిటరీ ఇనిస్పెక్టర్ సి.హెచ్ కరుణ పాల్గొన్నారు.

పుస్తక పఠనం అలవర్చుకోవాలి

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా శాఖ గ్రంథాలయంలో విద్యార్థులకు పరుగు పందెం, క్యారమ్స్ పోటీలను గ్రంథాలయ అధికారి అంగలకుదురు శివాజీ గణేషన్ నిర్వహించారు. అనంతరం కవి సమ్మేళన కార్యక్రమం ఏర్పాటు చేశామని ఈ కార్యక్రమానికి ఉమ్మడి గుంటూరు జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వంకదారి సుబ్బరత్నమ్మ హాజరైయ్యారు.ప్రతి ఒక్కరూ కూడా జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకోవాలంటే పుస్తక పఠనం అనేది తప్పనిసరి అని మోరల్ వాల్యూస్ తెలుసుకొని పెద్దల పట్ల గౌరవంతో మెలుగుతారని, జీవితంలో మంచి ఉద్యోగాలు సంపాదించి ఎదగటానికి గ్రంథాలయాలు ఎంతగానో తోడ్పడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కవులు డాక్టర్ శ్రీనివాసరావు, కే.శ్రీరామ చంద్రమూర్తి రెడ్డి,మల్లికార్జున పాల్గొన్నారు.డాక్టర్ శ్రీనివాసరావు స్మార్ట్ ఫోన్ల వల్ల విద్యార్థులు జ్ఞాపక శక్తిని కోల్పోతున్నారని పుస్తక పఠనం వల్ల వారు మేదస్సు మెరుగుపడుతుందని ఫోన్లకు బానిసవ్వకుండా పుస్తక పఠనం అలవర్చుకోవాలని విద్యార్థులకు తెలిపారు.జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కవులను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్దలు, విద్యార్థులు,గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్) వికేంద్రీకరణ

-నేటి నుంచి మండల, మున్సిపల్ స్థాయిలోనూ అమలు

విశాలాంధ్ర - బాపట్ల : ప్రజల నుంచి అర్జీలను స్వీకరించి వాటిని నిర్దిష్ట గడువులోగా పరిష్కరించే ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్) కార్యక్రమాన్ని ఈ నెల 18వ తేదీ సోమవారం నుంచి మండల, మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ జె. వెంకటమురళి తెలిపారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి సమీప మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాల్లో దరఖాస్తులు సమర్పించుకోవచ్చన్నారు. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ప్రజలకు పాలనను మరింత చేరువచేసేందుకు ఈ ఏర్పాటు చేసినట్లు వివరించారు. దీంతో త్వరితగతిన సమస్యలను పరిష్కరించేందుకు వీలవుతుందన్నారు. విస్తృత ప్రజాప్రయోజనాలను దృష్టిలో ఉంచు కొని అత్యంత పారదర్శకంగా, జవాబుదారీ తనంతో నిబద్ధతతో సమస్యల సత్వరం నాణ్య వంతమైన పరిష్కారానికి ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

26న రేపల్లెలో విస్తృత సేవా కార్యక్రమాలు



విశాలాంధ్ర - రేపల్లె : రేపల్లె తాలూకా ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీ సమైక్య ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో రేపల్లె ప్రాంతంలో విస్తృతంగా మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు సమైక్య అధ్యక్షులు,సీనియర్ న్యాయవాది దారం సాంబశివరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల26వ తేదీ భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం సందర్భంగా రేపల్లె పట్టణంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి భారత రాజ్యాంగ ఆమోదం విశిష్టత విధి విధానాలు ప్రకటిస్తామన్నారు. సమైక్య ఉపాధ్యక్షులుగా ఉన్న విశ్వనాథపల్లి వెంకటేశ్వరరావు అగ్రికుల క్షత్రియ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్‌ను అభినందించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసరావు,ఉపాధ్యక్షులు సయ్యద్ తాహిర్,అహ్మద్ విశ్వనాథపల్లి వెంకటేశ్వరరావు, కార్యదర్శులు వాగోలు బాబురావు,సాజిద్ భాష, గౌరవ అధ్యక్షులు దాసరి అమర్నాథ్, చెరుకూరి లక్ష్మణరావు, రేపల్లె మండల కన్వీనర్ కలి చేటి శ్రీనివాసరావు,నగరం మండలం అధ్యక్షులు కంచర్ల వెంకటరావు,భట్టిప్రోలు మండలం కన్వీనర్ బేతాళ వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ వెంకటమురళికి కృతజ్ఞతలు

- ఊసవరపు వెంకటేశ్వర్లు

విశాలాంధ్ర - నిజాంపట్నం : జిల్లాలో గిరిజనుల సమస్యలను కలెక్టర్ జె.వెంకట మురళి ప్రత్యేక చొరవ తీసుకుని పరిష్కరిస్తున్నారని గిరిజన ఐక్యవేదిక ఆంధ్రప్రదేశ్,తెలంగాణ రాష్ట్రాల కన్వీనర్ ఊసవరపు వెంకటేశ్వర్లు హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం నిజాంపట్నంలో అయన మాట్లాడుతూ జిల్లాలో నివసిస్తున్న కొంత మంది గిరిజనులకు ఇప్పటివరకు వరకు ఆధార్ కార్డులు లేక ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందడం లేదని వారికి ఆధార్ కార్డులు మంజూరు చేయాలని కలెక్టర్‌కు ఆదివాసి దినోత్సవం రోజున వివరించడం జరిగిందని దీంతో వెంటనే కలెక్టర్ స్పందించి జిల్లాలో నివసిస్తున్న గిరిజనులకు ఆధార్ కార్డులు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించి ఆధార్ కార్డులు లేని గిరిజనులకు గుర్తించి వారికి ఆధార్ కార్డులు మంజూరు అయ్యేలా చేశారని చెప్పారు.ఇందుకు అయనకు తమ గిరిజన ఐక్యవేదిక ఆధ్వర్యంలో ప్రత్యేక కృతజ్ఞతాభినందనలు అని చెప్పారు. గిరిజనులకు సరైన పనులు లేక ఎప్పటికప్పుడు బుట్టలను అల్లుకుని జీవనం సాగిస్తున్నారని వారికి సంవత్సరానికి రూ.10 వేల రూపాయలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని అలాగే రిక్షా తొక్కుకునే గిరిజ నులకు వారి రిక్షాలకు మోటార్లు ఏర్పాటుకు కృషి చేయాలని కలెక్టర్‌ను కోరినట్లు వెంకటేశ్వర్లు తెలిపారు.

'తన్నీరు'కు ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ చేయూత

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : రైలు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన తన్నీరు ఆంజనేయులుకు ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ సభ్యులు ఆదివారం ఆర్థిక సహాయం అందించారు.వైద్యశాలలో చికిత్స పొంది నివాసంలో ఉన్న క్షతగాత్రుడుని ఆర్గనైజేషన్ సభ్యులు పరామర్శించారు. ఈ సందర్భంగా ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ కార్యదర్శి బత్తుల సురేష్ మాట్లాడుతూ ఆంజనేయులు వృత్తిరీత్యా తాపీ పని చేస్తూ జీవనం సాగిస్తున్నారని,పని ముగించుకుని ఇంటికి వెళుతూ రైలు పట్టాలు దాటుతున్న సమయంలో రైలు ఢీకొనడంతో ఒక చెయ్యి పూర్తిగా తొలగించడంతో పాటు,కాలు విరగడంతో రాడ్లు వేసి చికిత్స పొందుతున్నాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజేషన్ గౌరవాధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు, అధ్యక్షుడు బండ్రెడ్డి గోపి,ట్రెజరర్ సువర్ణ రాజు,సభ్యులు విన్నకోట శ్రీనివాసరావు, రాబర్ట్‌వెస్లీ,బండి శ్రీనివాసరావు,బుర్ల సురేష్ తదితరులున్నారు.